జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :154 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 16 ఆదివారం 2025






2వ

## ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి

బిసి జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు

గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి

జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్



2వ

## తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం



2వ

## కులగణన చేస్తే..రాహుల్ కులం చెబుతారు

బిజెపి విమర్శలకు పిసిసి చీఫ్ ఎదురుదాడి

# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం

రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు

చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు

నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు



**నెల్లూరు:** అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే పక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇర్రిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు.. నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం.. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ..విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం.. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం.. కందుకూరి ప్రాంతంలో 18వందల ఎకరాలను గర్భకండ్రిగ కింద పెట్టారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం.. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా కాలయాపన చేసింది.. స్వచ్ఛభారత్ కింద ఇచ్చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు..

## ఆశావర్కర్లను తొలగించబోం

### ఉద్యోగభద్రత కల్పించాలన్న వర్కర్లు

### మంత్రి లోకేశ్‌కు విన్నవించిన ఆశాలు

**విశాఖపట్నం:** ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్ ని ఆశ వర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలఅంటూ మంత్రికి వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల కాలం పరిమితిని రద్దు చేయాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలన అన్నారు. వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేయాలి అని ఆశా వర్కర్లు కోరారు. నారా లోకేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి ఆశా వర్కర్లను మేము తీసేయం మీరు కొనసాగుతారని హామీ ఇచ్చారు. ఇక, టీడీపీ కార్పొరేటర్లు మమ్మల్ని తొలగించమని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు అంటూ ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కండువా వేసుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నామంటే పీడీ బాపూనాయుడు ఒత్తిడి కారణంగా అని ఆశా వర్కర్లు తెలిపారు. మొత్తం యూసీడీని వైసీపీ పార్టీ యంత్రంగంగా మార్చారు అని వారు పేర్కొన్నారు. అలాగే, మమ్మల్ని రాజకీయాల్లోకి కూడా లాగొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించండి అని వేడుకున్నారు. ఇదిలావుంటే ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు.



# దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

### ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం

### రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ కేబినేట్‌పై చర్చించలేదని వెల్లడి

**న్యూఢిల్లీ:** తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.

కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి



భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

**ఖమ్మం:** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లీంలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లీంల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లీంల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న
సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

# తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

హైదరాబాద్:తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ పక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు పక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర పక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

# కులగణన చేస్తే..రాహుల్ కులం చెబుతారు

**హైదరాబాద్:**ప్రధాని మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేతలు ధీటుగా బదులిస్తున్నారు. మోడీ కులం గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు.శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడ్తున్నారని మండిపడ్డారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పండి.. అప్పుడు రాహుల్ గాంధీ కులం గురించి చెబుతారని సవాల్ విసిరారు. రాహుల్
గాంధీ కులం అడగడం ఎందుకు..? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారు. రాహుల్ గాంధీనే సర్వేకి వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెప్తారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయండి' అని బీజేపీ నేతలకు మహేష్ గౌడ్ ఛాలెంజ్ విసిరారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఓర్వకల్లుకు ఆనాడే ఉయ్యాలవాడ పేరు ఖరారు

అమరావతి: ఓర్వకల్లు విమానాశ్రయానికి 'ఉయ్యాలవాడ' పేరు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న డ్రామాలతో ఆయన ప్రచార పిచ్చి పీక్‌కు చేరుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి నాలుగేళ్ల క్రితమే నాటి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలుసుకోకుండా సీఎం చంద్రబాబు ఈ అంశంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. రెడ్డి సంఘం ప్రతినిధుల పేరుతో కొందరిని పిలిపించుకుని వారితో ఒక వినతిపత్రం తీసుకున్నారు. సదరు సంఘం ప్రతినిధులు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు
ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని, గతంలో ఈ మేరకు సీఎంగా పనిచేసిన వైఎస్ జగన్ హామీ ఇచ్చి విస్మరించారంటూ చంద్రబాబుకు విన్నవించుకున్నారు. వెంటనే చంద్రబాబు చాలా అన్యాయం జరిగింది.. ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ పేరును పెడతానంటూ హామీ ఇచ్చేశారు. ఇదంతా కూడా నిత్యం చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియా పత్రికలో పెద్ద ఎత్తున ప్రచురించారు. నిత్యం వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు తాజాగా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు అంటూ చేసిన హంగామా ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోంది. గతంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ పేరును ప్రకటించడంతో పాటు, అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేసింది. రాష్ట్ర ప్రజలందరికీ ఈ విషయం తెలుసు. మార్చి 25, 2021న ఏపీ సీఎంగా వైఎస్ జగన్ ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తూ విమానాశ్రయానికి బ్రిటీష్ వారిపై పోరు సల్పిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెడుతున్నట్టు బహిరంగ సభలో ప్రకటించారు. దీనిని అన్ని ప్రముఖ మీడియా సంస్థలు ప్రముఖంగా ప్రచురించాయి. అంతేకాకుండా దీనిపై మే 16, 2021న నాటి వైయస్ జగన్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 21ని విడుదల చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో కేవలం 6 విమానాశ్రయాలుంటే నాలుగోసారి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకి వాటి పేర్లు కూడా తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

స్వాతంత్ర కాంక్షను ప్రజల్లో రగిలించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ఓర్వకల్లు విమానాశ్రయంకు పెట్టి నాలుగేళ్లు అయ్యిందని తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరించడం చంద్రబాబుకే చెల్లింది. చివరికి తన ప్రచార యావ, వైఎస్ జగన్‌పై విషప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో మహనీయుల పట్ల కూడా అగౌరవంగా వ్యవహరించిన చంద్రబాబు.. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఎప్పుడైనా జాతికి మార్గదర్శకులుగా వ్యవహరించిన మహనీయుల విషయంలో స్పందించే సమయంలో వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని, ముఖ్యమంత్రి హోదాకు ఉన్న గౌరవాన్ని దిగజార్చకూడదని సూచిస్తున్నాం అని అన్నారు.

# తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

**ప్రయాగ్‌రాజ్:** మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నాన మాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.

# దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

**: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

అమరావతి,: దేశంలోనే పరిశుభ్రతలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్" నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మన ఇళ్లు, ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉంటే దేశం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. అధికారులు, కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బలహీనవర్గాల బాలికల గురుకుల పాఠశాలలను 60 మంది పిల్లలతో ప్రారంభించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఎక్కడా లేని సౌకర్యాలు ఈ పాఠశాలల్లో కల్పించామని చెప్పారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మంజూరైన రెండింటిలో ఒకటి ఆత్మకూరుకు వచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.29కోట్లు నిధులు మంజూరు చేశాయని ప్రకటించారు. ఆత్మకూరులో వందపడకల ఆస్పత్రిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారని అన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఆత్మకూరు - సోమశిల రోడ్డు,
నెల్లూరుపాళెం - వింజమూరు, సంగం - కలిగిరి రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.25కోట్లతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రూ.85కోట్లతో విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టంలు పునర్నిర్మాణాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఏపీలో రూ.10,50,000 కోట్ల అప్పులున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు
రూ.1200కోట్ల మేర స్వాహా చేశారని విమర్శించారు. ఎంపీటీసీలు, సర్పంచులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎన్ని లక్షల కోట్ల అప్పులున్నా, మెరుగైన పాలన సాగిస్తామని ఉద్ఘాటించారు. ఫైనాన్స్ నిధులను రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు ఇస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

**గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం**

**రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు**

**నెల్లూరు పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**



**నెల్లూరు:** రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి
సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై తట్టెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని' చెప్పారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం' అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర

**ప్రతినెలా ఒక్కో ఇతివృత్తంతో స్వచ్ఛతా కార్యక్రమాలు**

**ప్రజల జీవన నాణ్యతకు స్వచ్ఛతా మార్గం..**

**ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**స్వచ్ఛాంధ్రలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేయాలి**

**ఈ ఏడాది చివరినాటికి అన్నింటా 100 శాతం మైలురాయిని చేరాలి**

**స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:**మనం బాగుంటే సమాజం బాగుంటుంది.. సమాజం బాగుంటే మనం బాగుంటాం.. ప్రజల జీవన నాణ్యత పెరగాలంటే స్వచ్ఛతా మార్గం చాలా ముఖ్యమని, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఇంకుడుగుంతలను పరిశీలించడంతో పాటు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసిన కంపోస్ట్ ఎరువు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, ఈ నెల మూడో శనివారం కూడా సోర్స్-రిసోర్స్ ఇతివృత్తంతో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ స్వచ్ఛతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోర్స్ వద్దే చెత్తను వేరు చేయడం, దాన్ని సక్రమంగా వినియోగించుకోవడం, చెత్త నుంచి సంపద సృష్టించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇలా చెత్తను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లభించే మొత్తాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చన్నారు. సర్క్యులర్ ఎకానమీకి ఇలాంటి వినూత్న చర్యలు చాలా కీలకమన్నారు. తడిచెత్త-పొడి చెత్తను ఇంటివద్దే వేరుచేసి అందించడం వల్ల తడి చెత్తను కంపోస్ట్ పిట్‌లో వేయడం ద్వారా దాదాపు 40 రోజుల్లోనే ఎరువుగా మారుతుందని.. కిలో రూ. 20 చొప్పున విక్రయించే ఈ ఎరువుకు మంచి డిమాండ్ ఉందన్నారు. రైతులు కూడా పెద్దఎత్తున వర్మీకంపోస్టును కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి విధానాలను పాటించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే అది డ్రెయిన్లలోకి చేరడంతో బ్లాక్ అయ్యే ప్రమాదముందన్నారు. భూగర్భ జలాల వృద్ధితో పాటు స్వచ్ఛత కూ దోహదం చేసే ఇంకుడు గుంతలను ప్రతిఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకుంటే రూ. 6 వేల మంజూరుతో నరేగా ద్వారా గుంతల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవచ్చని అన్నారు. ప్రత్యేక చొరవలో భాగంగా శనివారం జిల్లాలో 1,365 గుంతల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మండల, డివిజన్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఈ ఏడాది చివరినాటికి చెత్త సేకరణ, సరైన విధంగా విభజన, చెత్తనుంచి సంపద సృష్టించడం, పరిసరాల పరిశుభ్రం.. ఇలా ప్రతివిషయంలోనూ 100 శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మన గ్రామం పరిశుభ్రంగా ఉంటే, మన మండలం పరిశుభ్రంగా ఉంటుంది.. మన మండలం పరిశుభ్రంగా ఉంటే మన జిల్లా, ఆపై రాష్ట్రమే స్వచ్ఛతలో దేశానికే ఆదర్శరంగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రెడ్డిగూడెంలో జరిగిన స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్న విధానంతో పాటు తడిచెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. వేర్వేరు బిన్స్‌లో తడిచెత్త, పొడిచెత్త, హాజార్డస్ చెత్తను ఎలావేయాలో.. వాటిని పారిశుద్ధ్య సిబ్బందికి ఎలా అందజేయాలనే విషయాన్ని వివరించారు. నేను నా పరిసరాల పరిశుభ్రతకు రోజూ కొంత సమయం వెచ్చిస్తానని, నా వంతు బాధ్యతగా స్వచ్ఛతా కార్యక్రమాల కోసం శ్రమదానం చేస్తానని, ఆంధప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దడంలో నా వంతు కృషిచేస్తానంటూ కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ లక్ష్మీశ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. రాష్ట్రాన్ని హరితాంధప్రదేశ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు స్వచ్ఛత కూడా కీలకమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీవో పి.లావణ్య కుమారి, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, ప్రత్యేక అధికారి పి.బాలాజీ కుమార్ పాల్గొన్నారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నాలుగు వేల కోట్ల విలువైన తమిళనాడు మాజీ సీఎం జయలలిత ఆస్తులు ప్రభుత్వానికి అప్పగింత:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జయలలిత ఆస్తుల జప్తుఇప్పటి వరకు బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో ఉన్న ఆస్తులు.10 వేల చీరలు,750 జతల పాదరక్షలు,27 కిలోల బంగారం సహా మరెన్నో ఆస్తులు.బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో భద్రపరిచిన తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలితకు చెందిన ఆస్తులు,పత్రాలను కోర్టు అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. వీటిలో 10 వేల చీరలు, 750 జతల పాదరక్షలు,27 కిలోల బంగారం,వజ్రాభరణాలు, రత్నాలు,601 కిలోల వెండి వస్తువులు,1,672 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు,8,376 పుస్తకాలు ఉన్నాయి. వీటిని భారీ భద్రత మధ్య ఆరు ట్రంకు పెట్టెల్లో తరలించారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు.ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయింది.ఈ క్రమంలో అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను కర్ణాటకకు తరలించి బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఇప్పటి వరకు భద్రపరిచారు. జప్తు చేసిన సమయంలో ఈ ఆస్తుల విలువ రూ.913.14 కోట్లుగా అధికారులు అంచనా వేయగా, ఇప్పుడు కనీసం రూ.4 వేల కోట్లుగా ఉండొచ్చని సమాచారం.

## విద్యా వ్యవస్థ పటిష్టం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



200 కోట్ల రూపాయలతో శ్రీనివాసపురంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం.విద్యార్థులకు దుస్తులు,విద్యా ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి గారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో MLA పాల్గొన్నారు.మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు .గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు వితరణ.చేసిన విద్యాభ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు.రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీనివాసపురం పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న వెంకటరాముడుకు ఘనంగా సన్మానం



**తుగ్గలి:ఉదయం న్యూస్**

తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామ విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న వెంకటరాముడుకు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి రావడంతో శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తుగ్గలి తహసిల్దార్ రమాదేవి,డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు,మండల సర్వేయర్ సుధాకర్ లు తదితరులు పూలమాలవేసి బహుమతులను ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మరియు డిప్యూటీ తహసిల్దారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ వీఆర్వో గా విధులు నిర్వహిస్తూ మండలంలో అందరి ఆదరణ పొందిన వ్యక్తి అని, రీ సర్వేలో రైతుల జటిలమైన సమస్యలను ఆయన పరిష్కరించారని వారు తెలియజేశారు. అనంతరం వెంకటరాముడు మాట్లాడుతూ వీఆర్వోగా విధులు నిర్వహించడానికి సహకరించిన రెవెన్యూ అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు,రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విఆర్వోలు, మండల విలేజ్ సర్వేయర్లు, మండల వీఆర్ఏలు,కార్యాలయ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపా యాల కల్పనే ధ్యేయం కూటమి ప్రభుత్వం

**పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)**



గ్రామాల్లో మౌలిక సదుపా యాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజ్ అన్నారు. పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో ఎంఎన్ఆర్జిఎస్ నిధులు 55 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ల ను ప్రారంభించిన కర్నూల్ ఎంపీ నాగరాజ్ పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ ఆధ్వర్యంలో మస్తానయ్య స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, ఎంపీ బస్తిపాటి నాగరాజ్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ లో సిమెంటు రోడ్ల పనులు ప్రారంభించి వాటిని పూర్తి చేశామని తెలిపారు. నలకదొడ్డి గ్రామానికి తాగునీటికి ఇబ్బంది లేకుండా హంద్రీనీవా ద్వారా తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేశామని అన్నారు. ఇంటింటికి తాగునీటి కొలయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోవడంతో గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడిపోయాయని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను కేటాయించినట్లు తెలిపారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా అందిస్తామని భరోసా ఇచ్చారు.

# విజయభారతి టాటా మోటార్స్ కొత్త వాహనాల ఆవిష్కరణ.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

విజయభారతి టాటా మోటార్స్ వారు మార్కెట్లోకి కొత్త మోడల్స్ను కార్లను శనివారం విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా శాఖ అధికారి మురళి పాల్గొన్నారు.. ముఖ్య అతిథిగా విచ్చేసిన రవాణా శాఖ అధికారికి ఘనస్వాగతం లభించింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి కొత్త శ్రేణి వాహనాలను రిబ్బన్ కట్ చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో మురళి మాట్లాడుతూ విజయ భారతి టాటా మోటార్స్ వారు ఎప్పటికప్పుడు కొత్త వాహనాలను మార్కెట్లోకి తీసుకురావడం శుభ పరిణామం అని అన్నారు. వినియోగదారులకు మన్నికైన సేవలు అందిస్తున్నందుకు విజయ భారతి టాటా మోటార్స్




వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే సమస్త అధిపతి వెంకటరామణ్ సభాపతి మాట్లాడుతూ అందుబాటులో ఇంధన ఎంపికలు పెట్రోల్, సిఎన్జి, ఎలక్ట్రిక్ ఉన్నాయి అని అన్నారు.నెక్సాన్ డీజిల్లో కుడా అందుబాటులో ఉంది. టియాగో ప్రారంభ ధర రూ.4.99/- లక్షలు,టిగోర్ రూ.5.99/- లక్షలు
,నెక్సాన్ రూ.7.99/- లక్షలు,ఎలక్ట్రిక్ టియాగో ఇవీ ప్రారంభ ధర రూ.7.99/- లక్షలు,నెక్సాన్ ఇవీ రూ.12.49/- లక్షలు ఉన్నాయని వివరించారు.
బుకింగ్లు ప్రారంభమయ్యాయి ఆసక్తి గల కస్టమర్ ఆన్లైన్ ద్వారా మరియు షో రూమ్ని సందర్శించడం ద్వారా బుక్ చేసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమానికి సీబీఐ రీజినల్ మేనేజర్: ఎస్. వెంకటేశ్వరరావు ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్: సెల్వరాజ్ గ బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్ట్ జనరల్ మేనేజర్: పి అమరంత్ రెడ్డి పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం మిషన్ల పంపిణీ

**అమరావతి,ఫిబ్రవరి 15ఉదయం న్యూస్**

మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం మిషన్ల పంపిణీ చేయడం అభినందనీయమని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో జన చైతన్య సమితి నైపుణ్య శిక్షణ కేంద్రంలో టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్)సంస్థ సహకారంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నాట్స్ సంస్థ శిక్షణ పొందిన మహిళలకు మిషన్లు




పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పేద మహిళల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఉత్తర అమెరికా తెలుగు సంఘం( యుఎస్ఏ)నేషనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ బాలినేని మాట్లాడుతూ నాట్స్ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి దేవిరెడ్డి కిరణ్మయి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికి చేయూతనందించుటకు కుట్టు శిక్షన ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,అన్నవరం స్టాలిన్ బాబు,ఎంపీపీ మేకల హనుమంతరావు ,మండల టిడిపి అధ్యక్షులు మల్లాది విష్ణు,డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి వెంకటేశ్వరరావు, బుచ్చియ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,మండల టిడిపి నాయకులు షేక్ జానీ, జన చైతన్య సమితి ప్రతినిధి షేక్ లియాకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను,పదిమంది మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే ప్రవీణ్, ఎన్ఆర్ఐ రామకృష్ణ,కిరణ్మయి చేతుల మీదగా పంపిణీ చేశారు.

# జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం

**పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**

**అదనపు ఎస్పీ అడ్మిన్ జేవీ సంతోష్**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 15**

పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ అడ్మిన్ జెవి సంతోష్ శనివారం నేర సమీక్షా సమావేశం నిర్వహించిన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని, ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల పిర్యాదులు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గాని, సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు."ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్ లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళల పై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు




సదరు నేరాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రకాలు ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట %యూా దీూా=ణూ% ను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు రైడ్ లు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తే నేరాలు కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటిషన్లు, %ఱూజూా% కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 %జత్రీూజ% కేసులు, మిస్సింగ్ కేసులు, , గంజాయి, నాటుసారా ల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. అదేవిధంగా ఈ నెలలో 26 వ తేదీన పల్నాడు జిల్లా నందు జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా ముఖ్యంగా కోటప్పకొండ, అమరావతి, సత్రసాల, దైద శివాలయాల వద్ద ఏర్పాటు చేసుకోవలసిన బందోబస్తుల గురించి మరియు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించడం జరిగింది. జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ, 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం మరియు సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అధికారులను హెచ్చరించారు. రౌడీలు, సస్పెక్ట్ లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి ప్రవర్తన ఎలా ఉంది, వారు కొత్త వ్యక్తులను ఎవరినైనా కలుస్తున్నారా, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా వంటి సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు.గంజాయి అక్రమ రవాణా, క్రయ విక్రయాల పై కఠినంగా వ్యవహరించాలన్నారు.
జిల్లాలో గాంజాను నిర్మూలించడానికి కొన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాటిని అరికట్టే దిశలో ఉన్నట్లు తెలిపారు.
విచారణ దశలో వున్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తుచేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు.
సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. నిందితుడికి కోర్టు శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వటం ఆర్ధిక విధ్వంసమా

**గ్రామ సచివాలయాలు నిర్మించడం ఆర్థిక విధ్వంసమా**

**పాఠశాలలను రూప రేఖలు మార్చడం ఆర్థిక విధ్వంసమా**

**కూటమి ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం**

**వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 15**

గాంధీ కలల కన్న గ్రామ స్వరాజ్యం, ప్రజలకు అన్ని ,గ్రామం లోనే సేవలు అందేలా గ్రామ సచివాలయంను నిర్మించడం ఆర్థిక విధ్వంసమా,రైతులకు గ్రామం లోనే భరోసా కలిపించే విధంగా రైతో భరోసా కేంద్రంను నిర్మించడం ఆర్థిక విధ్వంసమా,ప్రజలు ఆరోగ్యం గా ఉండాలని గ్రామం లోనే ఆరోగ్య సేవలు అందాలి అని విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మిచటం, ఫ్యామిలీ డాక్టర్,కాన్సెప్ట్ ఏర్పాటు చేయటం,ఆర్థిక విధ్వంసమా,గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలు ఆంగ్లం విద్య ను ప్రవేశ పెట్టటం ఆర్థిక విధ్వంసమా, నాడు నేడు కింద ప్రయివేటు విద్యా సంస్థ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో నూతన భావనాలు, నాన్యతమైన విద్యను ఇవ్వటం ఆర్థిక విధ్వంసమా,పేద పిల్లలు చదవాలని అమ్మవడి వేయటం ఆర్థిక విధ్వంసమా, రాష్ట్రం లోనే కనివిని ఎరగని విదంగా 17 ప్రభుత్వ వైద్య ఆసుపత్రి మరియు వైద్య కళాశాల లు నిర్మించటం లో ఆర్థిక విధ్వంసమా, పేద ప్రజలు కోసం ఆరోగ్య శ్రీ కింద 25 లక్షలు వరకు ఖర్చు అయ్యే వరకు ఉచితంగా




ఇవ్వటం ఆర్థిక విధ్వంసమా,జగనన్న పాలనలో 2.73 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు ద్వారా పేద ప్రజలకు అందించటం అర్థక విధ్వంసమా, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ లో కేవలం పెన్షన్ పథం మాత్రమే అములు చేసారు, మిగతా వాటి ఊసే లేదు, సంపద సృష్టిస్తా అన్న చంద్రబాబు గారు సంపద ఎలా సృష్టి స్తాడో చెప్పటం లేదు, రాయలసీమ సాగునీరు త్రాగునీరు ఇబ్బందులు గూర్చి ద్రుష్టి పెట్టటం లేదు, రాష్ట్రం లో అత్యంత వెనుక బడిన ఆలూరు తాలుక అభివృద్ధి పై ఏలాంటి ద్రుష్టి పెట్టటం లేదు ఆలూరు నియోజకవర్గం అంత త్రాగు నీరు లేక అవస్థలు పడుతున్నారు, అత్యధికంగా వర్షం పై ఆధార పడే పరిస్థితి ఉంది సరైన సాగునీరు లేక వలస వెళ్లి పక్క రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉంది అని కూటమి ప్రభుత్వం పై విరుచుక పడ్డ వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్,కొత్తకాప శేషాద్రి రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు హోలిగేరి వెంకట్ రెడ్డి, ఎల్లర్తి అశోక్ రెడ్డి,మోదీన్, యండి హళ్లి మల్లికార్జున రెడ్డి, తిక్కన,ప్రకాష్ రెడ్డి, రంగస్వామి, యువ నాయకులు ప్రవీణ్, పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణం లోని టిడ్కో గృహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ముందుగా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారందరికీ తడి చెత్త పొడి చెత్త బయటపడేయకుండా ఉండాలని దానికి సంబంధించిన టబ్బులను ప్రజలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు గతంలో టీడీపీ హయాంలో దోమలపై దండయాత్ర పెట్టినప్పుడు వైసీపీ నాయకులు నవ్వారు కానీ ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో దోమలవలన ఎంతోమంది కొత్త రోగాలకు గురయ్యారు. అలా కాకూడదనే ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. మళ్లీ అటువంటి ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...నేడు ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి ప్రజల కోసం ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ అధికారులతో పర్యవేశిస్తున్నాం ప్రజలెవరు అనారోగ్యానికి కురికాకుండా చూసుకుంటామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులు వివిధ కార్యక్రమల ద్వారా అవగాహనా కల్పిస్తున్నారు...నాయకులకు టీడీపీ నాయకులపై బురద జల్లడం తప్ప వేరే ఏమి చేయడం లేదు...మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆళ్ళగడ్డ గా మార్చేందుకు కృషి చేస్తున్నాం...1392 టిడ్కో గృహాల్లో చాలామంది ఇల్లు లేక రెంట్ కు ఉన్నవాళ్లే ఉన్నారు కానీ.

లబ్ది పొందిన వారేమో ఎక్కడో ఉండి అసలైన పేదవారికి రెంట్లకు ఇచ్చి హాయిగా ఉన్నారు...ఎవరైతే వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడెక్కడ వారో ఇల్లు తీసుకున్నారో అందులోను పెట్రోల్ బంక్ ఓనర్ కూడా నిరుపేద కింద ఇల్లు తీసుకున్నాడో వారందరి లిస్టులు త్వరలో నాకు ఇవ్వాలి అని మున్సిపల్ కమిషనర్ కి తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..ఈరోజు 100 మంది సమస్యలు తెలపడం జరిగింది

అందులో ముఖ్యంగా పెన్షన్ , ఇల్లు ఆరోగ్యం కరెంట్ , సంబంధించి సమస్యలు తెలపడం జరిగిందివెంటనే అధికారులకు సమస్యల తో కూడిన వినతులను సంబంధిత అధికారులకు

ఇచ్చి పరిష్కరించే విధంగా చూడాలని చెప్పిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ఇక్కడ ఏం ఏం కావాలో అన్ని తెలుసుకొని త్వరలోనే ఆళ్ళగడ్డ లోనే అతి సుందరముగా మారుస్తా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు టిడ్కో గృహాల్లో చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టిస్తానని వాటర్ సమస్య లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు

# గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చేసిన భుఆ క్రమణలను బయటికి తీయకుండా పేదల ఇళ్లను కూల్చివేయడానికి కసరత్తు చేస్తున్న అధికారులపై తిరుగుబాటు తప్పదు...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




ఇల్లు లేని నిరుపేదలు గత ప్రభుత్వ హయాంలో దక్కకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో భూ పోరాటాలు చేసి గోపవరం మండలం పి పి కుంట వద్ద మరియు బద్వేల్ మండలం సి కొత్తపల్లి, భాకరాపేట గుడిసెలు వేసుకొని కాలక్రమంలో చిన్నపాటి రేకుల షెడ్లు నిర్మించుకొని అక్కడే స్థిర నివాసం చేస్తున్నారని కానీ నేడు వైసీపీ నాయకుల మాటలు విని ఏదో ఒక విధంగా వాటిని తొలగించాలని చూస్తుండటం అలాంటి వారికి కొంతమంది కూటమి నాయకులు కూడా పొంతపడటం సిగ్గుచేటని పేదల ఇళ్ల జోలికొస్తే తిరుగుబాటు చేయక తప్పదని కమ్యూనిస్టు పార్టీలకు కేసులు, జైలు కొత్త కావని తక్షణమే అధికారులు పునరాలోచన చేసి పేదల పక్షాన నిలబడాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు శనివారం సిపిఐ కార్యాలయం జేపీ భవనం నందు పడిగే వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బద్వేల్ నియోజకవర్గంలో జరిగిన భూ ఆక్రమణలు తగ్గుతాయని వైసీపీ నాయకుల వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటారని భావిస్తే నేడు అందుకు భిన్నంగా సిండికేట్ రాజకీయాలు నడుపుతూ పేదలు రెండు స్థలాలను గుంజుకుని తిరిగి వారికి కట్టబెట్టాలని ప్రభుత్వ అధికారులు చూస్తున్నారని 10 సంవత్సరాల కాలంగా ఉన్న కాలనీలను సైతం కూల్చివేస్తామని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని నిజంగా రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే బద్వేలు గోపవరం కాశీనాయన అట్లూరు మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు వైసీపీ పెద్దలు గద్దలుగా వాలిపోయి కాజేశారని వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు దళితుల ఓట్లతో గద్దెలెక్కిన ప్రజా ప్రతినిధులు పేదలకు అండగా ఉండాల్సింది పోయి పేదలకు అన్యాయం చేయండి అనేటువంటి పద్ధతిలో తొలగించమని తీర్మానం చేయించడం బాధాకరం జరుగుతున్న భూ పోరాటాలలో ఇంటి నిర్మాణాల కోసం ఒక్కొక్కరు లక్షల నుండి రెండు లక్షల రూపాయల వరకు హెచ్చించి రేకుల షెడ్లు వేసుకున్నారని అలాంటి వారి పట్ల మానవత్వం లేదా కనీసం వారు లద్దదారులా కాదా అని పరిశీలన కూడా చేయకుండా డ్రోన్ కెమెరాలు పెట్టి ఫోటోలు వీడియోలు తీయించి ప్రజలను భయాందోళనకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు పేదల కాలనీల జోలికి వస్తే ఎంతటి పరిణామాలను ఎదురుకోవడానికైనా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కేసులు పెట్టిన జైళ్లకు పంపించిన ఏ ఒక్క నాయకుడు నెరవకూడదని పేదల కోసం జైలు ఊచలు లెక్కపెట్టిన ఇబ్బందేమీ లేదని అధికారుల తీరును నిరసిస్తూ సోమవారం నుండి ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని ఈ అవినీతి రెవెన్యూ అధికారుల బండారం బయట పెడుతూ ప్రతిరోజు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు పి బాలు, పీవీ రమణ, ఇమ్మానియేల్ పెంచలయ్య విజయమ్మ నాగేష్ రవికుమార్ సునీల్ కుమార్ నాయకులు వెంకటయ్య ఓబులేసు షాహిదా ఓబులమ్మ, లక్ష్మమ్మ నాగ సుబ్బయ్య రమణయ్య సుబ్బారెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమోన్మాది గణేష్ అరెస్ట్

**రాయచోటి ,ఫిబ్రవరి 15: (ఉదయం ప్రతినిధి)**



నాకు దక్కనిది ఎవ్వరికి దక్కకూడదు అని మగధీర సినిమా డైలాగ్ ను స్ఫూర్తిగా తీసుకున్న ప్రేమోన్మాది గణేష్ ను శనివారం మదనపల్లె పోలీసులు అరెస్టు చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గణేష్ అరెస్టు వివరాలను విపులంగా వివరించారు.తన ప్రేమను అంగీకరించక పోగ, వేరొకరితో నిశ్చితార్థం చేసుకొందన్న విషయాన్ని జీర్ణించుకోలేక, దేశమంత కుడా జరుపుకునే ప్రేమికుల రోజుకే మచ్చ తెచ్చేలా పథకం ప్రకారం యాసిడ్ ,కత్తితో హత్య చేసేందుకు ప్రయత్నించిన ప్రేమోన్మాది గణేష్ ను కట కట పాలు చేశారు అన్నమయ్య జిల్లా పోలీసులు.నిన్నటి దినం హత్యాయత్నానికి పాల్పడిన గణేష్ ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు తెలిపారు..ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ ప్రేమికుల రోజున గుర్రంకొండ మండలం పెరంపల్లికి చెందిన గౌతమి పై యాసిడ్ తో పాటు కత్తి తో దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కుడా సంచలనం రేపిందన్నారు.గౌతమి గణేష్ లిద్దరికీ కుడా మదనపల్లె లోని ఓ ప్రైవేట్ కళాశాలలో పరిచయం ఏర్పడిందని అప్పటి నుండి అతను ఆ యువతని ప్రేమించాలని కుడా వేదిన్చినట్లు విచారణలు వెల్లడైన్నట్లు వారు పేర్కొన్నారు.అయితే ఇటివలే గౌతమికి వారి సమీప బందువుతో నిశ్చితార్థం అయ్యిందన్న విషయం తెలుసుకొన్న ప్రేమోన్మాది గణేష్ జీర్ణించుకోలేక ,మానవ మృగంగా మరిపోయ్యాడు. నాకు దక్కనిది ఎవ్వరికి దక్కుకుడదని సినిమా డైలాగ్ తో అనుకున్న ప్రకారమే ముందుగానే యాసిడ్ కొనుక్కొని దానితో పాటు కత్తిని కుడా అతని వెంట తీసుకోని నిన్నటి దినం యువతి ఉన్నటువంటి గుర్రంకొండ మండలం పేరంపల్లెకు ఉదయం చేరుకొన్నాడు.ఆమె ఉన్నటువంటి ఇంటిలో ఎవ్వరు లేరన్న విషయాన్నీ గ్రహించిన తర్వాత ఒక్కసారిగా యువతీ ఇంటిలోకి ప్రవేశించి ఆమె పై ముందుగా యాసిడ్ దాడి చేయగా ఆ యువతి కుడా ఆ ప్రమాదం నుండి తప్పించు కునేందుకు అన్ని ప్రయత్నాలు చేసిందన్నారు.అయితే ఆపై ప్రేమిన్మాది కత్తితో దాడి చేయగా తప్పించుకునే ప్రయత్నంలో నె స్వల్పంగా గాయపడినట్లు తెలియజేశారు.ఆ యువతీ కేకలు వేయడంతో అందుబాటులో ఉన్నవారు అక్కడికి వస్తున్నట్లు గమనించిన ప్రేమోన్మాది అక్కడి నుండి పారిపోయ్యాడన్నారు.వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు ఆమె విద్యం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వం ఆసుపత్రికి తరలించమన్నారు.వారి కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి సంఘటన జరిగి ఒక రోజు గడవక ముందే మదనపల్లె డిఎస్పి అద్వర్యంలో బృందాలుగా విడి పొయ్యి నిందితుని గాలింపు చర్యలు చేపట్టగా బెంగళూరుకు పారిపోయే ప్రయత్నంలో వాయిల్పాడు సి ఐ తన పొలిసుసిబ్బందితో గణేష్ ను అరెస్ట్ చేసినట్లు ఎస్పి తెలియజేసారు.అరెస్ట్ అయిన ప్రేమోన్మాది పై కీలకమైన సెక్షన్ లు నమోదు చేసి భవిష్యత్తులో ఇటువంటి దారుణాలు జరగకుండా పొలిసు శాఖ చర్యలు తీసుకొంటుందని మీడియా ద్వరా ఎస్పి విద్యాసాగర్ నాయుడు స్పష్టం చేశారు..గణేష్ అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

# బద్వేల్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజారోగ్య సిబ్బందికి మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి హెూంకంపోస్టింగ్ , తడిచెత్త పొడి చెత్త వేరు చేయుట వంటి విషయాలపై అవగాహన (కెపాసిటీ బిల్డింగ్) కల్పించారు.బద్వేల్ పురపాలక సంఘంలోని 23 సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ స్కూల్ లు మరియు కాలేజ్ లలో నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త పొడి చెత్త వేరు చేయుట,హెూం కంపోస్టింగ్ పైన అవగాహన కల్పించారు.కోటవీధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మునిసిపల్ కమీషనర్ పాల్గొని విద్యార్థినులకు చెత్త పొడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి అవగాహన కల్పించారు.అనంతరం బద్వేల్ రెవెన్యు డివిజనల్ అధికారి చంద్ర మోహన్ గారి ఆధ్వర్యంలో బద్వేల్ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి, బద్వేల్ తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ ,రెవెన్యు సిబ్బంది,పోలీసు సిబ్బంది, పురపాలక సంఘంలో అందరూ సచివాలయాల సిబ్బంది పాల్గొని పరిసరాలు శుభ్రం చేశారు. పురపాలక కార్యాలయం, బద్వేల్ఎం



# శారీరక సంబంధం లేకుండా భార్య మరో వ్యక్తిని ప్రేమించడం అక్రమ సంబంధం కిందకు రాదు..?

# మధ్యప్రదేశ్ హై కోర్టు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

శారీరక సంబంధం పెట్టుకోకుండా భార్య మరో వ్యక్తిని ప్రేమించడాన్ని అక్రమ సంబంధంగా పరిగణించలేమని మధ్య ప్రదేశ్ హై కోర్టు తీర్పు ఇచ్చింది. లైంగికంగా కలిస్తేనే అక్రమ సంబంధం అవుతుందని జస్టిస్ జీఎస్ అహ్లువాలియా పేర్కొన్నారు. తన భార్య వేరే వ్యక్తిని ప్రేమిస్తున్నందున భరణం పొందే హక్కు లేదన్న భర్త వాదనను హై కోర్టు తోసిపుచ్చింది. భర్త నెలకు 4000 రూపాయలు మధ్యంతర భరణం చెల్లించాలన్న ఫ్యామిలీ కోర్టు ఆదేశాలను సమర్థించింది.

# రహదారి భద్రత - అందరి బాధ్యత

## బద్వేలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఇది అందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో నేడు శ్రీ రాచపూడి నాగభూషణం కళాశాల ,బద్వేల్లో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావ్ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఇదే సరైన మార్గమని ఆయన విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల లోపు వయసు గల ఎవరు డ్రైవింగ్ చేయరాదని చెప్పారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి అన్నారు. అత్యధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని , కుటుంబంలో ఒకరి మరణం అందరినీ బాధిస్తుందని అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఇది చట్టరీత్యా నేరమని బద్వేల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజగోపాల్ విద్యార్థులకు తెలిపారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది టు వీలర్ పైన వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆయన కోరారు. రోడ్డు భద్రత పైన అందరికీ అవగాహన ఉండాలని అందుకే ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచపూడి నాగభూషణం కళాశాల పరిపాలన అధికారి రాచపూడి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలి:

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లాలో ఇసుక రవాణాపై నిరంతరం నిఘా పెట్టాలని ఆర్డీవోలు తహసీల్దార్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఆయా చోట్ల ఇసుక అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాభాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు, మన ఇల్లు, మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం అందరిలో ఉండాలి

**ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయాలి పంచాయతీ సెక్రటరీ సాలేహ బొఖ్రియా**

**పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)**



అందరి భాగస్వామ్యంతో మన పత్తికొండ మండలం దూదెకొండ గ్రామం శుభ్రమైన గ్రామంగా తయారు చేసుకుందాం అని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా పేర్కొన్నారు..శనివారం పత్తికొండ మండల కేంద్రంలో దూదేకుల గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముజ్జు రెహ్మాన్, ఎంపీటీసీ రంగన్న, పాల్గొన్నారు "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ ని ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు.అనంతరం స్కూల్ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.. ప్రతి నెల ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం చేయబడుతున్నామని చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్బిన్ లలో వేసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని పంచాయతీ సెక్రెటరీ సాలేహ బొఖ్రియా ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం జరుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది.

# కోసిగిలో ఎంఈఓ ల ఆధ్వర్యంలో అక్షరాస్యత పెంచాలని ర్యాలీ

**పిల్లలు బడికి పెద్దలు పనికి వలసలు వద్దు బడి ముద్దుఅనే నినాదాలతో కోసిగిలో భారీ ర్యాలీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలి**

**ఉదయం న్యూస్ మా ప్రతినిధి కోసిగి :-**



మండల కేంద్రమైన కోసిగిలో ఎంఈఓ ల ఆధ్వర్యంలో కోసిగిలో ఉన్నటువంటి జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మరియు జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థి విద్యార్థునులతో కలిసి కోసిగిలోని పురవీధుల గుండా పిల్లలు బడికి పెద్దలు పనికి , వలసలు వద్దు బడి ముద్దు అనే నినాదాలతో వలసలు వెళ్లిన పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు మొయినుద్దీన్ మరియు శోభారాణి మాట్లాడుతూ రాష్ట్రంలోనే కోసిగి మండలం వలసలు వెళ్ళే దానిలో ప్రథమ స్థానంలో ఉందని ఇలా విద్యార్థులు వలసలకు వెళ్లడం వలన అక్షరాస్యత శాతం తగ్గి నిరక్షరాస్యత శాతం పెరిగిందన్నారు. కోసిగి మండలంలో ఇప్పటికే ఐదు సీజనల్ హాస్టళ్లు ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులకు తమ వెంట వలసలకు తీసుకొపోకుండా ఉంటే ఇంకా 20 సీజనల్ హాస్టళ్లు ప్రారంభమవుతాయని ఒకవేళ తల్లిదండ్రులు వారి పొట్టకూటి కోసం వలసలు వెళ్లాలని అనుకుంటే తమ పిల్లలకు ఇక్కడే హాస్టల్లో వదిలేసి వెళ్లాలని వారి చదువు అభివృద్ధికి కృషి చేస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని, పిల్లలు క్రమం తప్పకుండ పాఠశాలలకు వచ్చి చదువుకుంటే వాళ్ళు మంచి ప్రయోజకులు అవుతారని ఇప్పుడున్న సమాజంలో మీ పిల్లలు చదువుకుంటేనే వారికి ఒక గుర్తింపు అనేది ఉంటుందని పిల్లల తల్లిదండ్రులు దీనిని దృష్టిలో ఉంచుకొని తమ పిల్లలకు వలసల నివారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండలం ఎంఈఓ 1 మొయినుద్దీన్, ఎంఈఓ 2 శోభారాణి, బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, గర్ల్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు నాగేశ్వరి దేవి,ఉపాధ్యాయులు రాజారాం, రాజమౌళి, సంజన్న, ఓబులేష్ మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఏపీ పర్యాటక అభివృద్ధికి మోడీ ప్రభుత్వం నిధులు కేటాయింపు

**బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 15 :**



"స్వదేశ్ దర్శన్" పథకం కింద ఆంధ్రప్రదేశ్ లో థీమ్ ఆధారిత సర్క్యూట్ ల అభివృద్ధికి 150 కోట్ల రూపాయల మంజూరు చేసినట్లు బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ శనివారం విలేకరులకు తెలిపారు."ప్రసాద్ పథకం" కింద అమరావతి టెంపుల్, శ్రీశైలం ఆలయం మరియు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి 125 కోట్ల రూపాయలను మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో అంతర్జాతీయ "క్రూయిజ్ టెర్మినల్" నిర్మాణం కొరకు 96 కోట్ల రూపాయలను మోడీ ప్రభుత్వం మంజూరు చేసినట్లు హనుమంత్ యాదవ్ తెలిపారు.

## స్వచ్ఛభారత్ సేవక్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దృఢ సంకల్పంతో ముందుకు తీసుకువెళుతున్న స్వచ్ఛభారత్ సేవక్ కార్యక్రమంలో దేశంలోని ప్రతి పౌరుడు భాగస్వామ్యులు కావాలని బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేశ్వర్లు తెలియజేశారు.శనివారం రోజున మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నందు గ్రామ సర్పంచ్ చౌడప్ప అధ్యక్షతన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పునః ప్రారంభించారు.అనంతరం గ్రామ ప్రజలు మరియు అధికారులు,ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ సేవక్ ప్రతిజ్ఞను నిర్వహించారు.అనంతరం ప్రభుత్వం ప్రజల కొరకు అందజేసిన చెత్త సేకరణ బుట్టాలను వారు ప్రజలకు అందజేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండి తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని గాంధీ జయంతి నాటికి పరిశుభ్ర భారతావనిని సాధించే విధంగా ప్రజలు భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ వడ్డె వీరేంద్ర,నాగప్ప, నరేష్,కోదండ రాముడు,మనోహర్, సురేంద్ర,చిన్న హుస్సేన్,గ్రామ పారిశుద్ధ కార్మికులు రాజశేఖర్,మద్దిలేటి, శామ్యూల్,సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండల పరిధిలోని గల అన్ని గ్రామ పంచాయతీల యందు గ్రామ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు చెత్త సేకరణ బుట్టాలను పంపిణీ చేశారు.

## అర్చన విద్యాసంస్థల దాతృత్వం అభినందనీయం

**రాయచోటి ఫిబ్రవరి 15: (ఉదయం ప్రతినిధి)**



నిరుపేదల ఇంటి గృహాలపై 'సూర్య ఘర్' పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సామాజిక బాధ్యత కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఏర్పాటు నిమిత్తం అర్చన విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నందలి చాంబర్లో రాయచోటి అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.మదన్మోహన్ రెడ్డి రూ.5,72,512 విలువ గల చెక్కును కలెక్టరుకు అందజేశారు. ఈనెల ఒకటవ తేదీన సంబేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించిన నేపథ్యంలో.. నలుగురు పేదల ఇండ్లపై ఏర్పాటు చేసిన 2 కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించి ఉన్నారు. సామాజిక బాధ్యత

కింద సదరు సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఖర్చును భరించేందుకు అదే రోజు అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం నాడు అందుకు సంబంధించిన చెక్కును కలెక్టర్ కు అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ ను కలెక్టర్ అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ప్రతినిధి భరత్ రెడ్డి పాల్గొన్నారు.పంచమన విద్యాసంస్థల్లో డైరెక్టర్ మదన్మోహన్రెడ్డిని అభినందిస్తున్న కలెక్టర్ శ్రీధర్

## పిల్లలకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న సి,డి గ్రేడ్ పిల్లలకు అర్థమయ్యే రీతిలో అధ్యాపకులు బోధనా పద్ధతులను పాటించి పాఠాలను బోధించాలని మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు,ఏఎంఓ రఫీలు తెలియజేశారు.శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పడ్డ కాంప్లెక్స్ ల పరిధిలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ మరియు స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ కు ప్రతినెల మూడవ శనివారం సమావేశాలు నిర్వహించాలని జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలియజేశారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం శనివారం రోజున తుగ్గలి మరియు పగిడిరాయి కాంప్లెక్స్ పరిధిలో సమావేశాలను వారు నిర్వహించారు. అనంతరం తుగ్గలి మరియు జొన్నగిరి కాంప్లెక్స్ అసిస్టెంట్లను ఏఎంవో రఫీ మరియు ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సి,డి గ్రేడ్ సంబంధిత విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను అభ్యసించాలని వారు తెలియజేశారు.విద్యార్థులలో నైపుణ్యతను గుర్తించి వారిని ప్రోత్సహించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబురావు,ఉపేంద్ర మరియు సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

## పునఃప్రారంభమైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

**తుగ్గలి: ఉదయం న్యూస్**



తుగ్గలి మండల పరిధిలోని గల రాంకొండ గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని రాంకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ముంతాజ్ భేగం,ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్.నాగరాజు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో శనివారం రోజున పునః ప్రారంభించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ముంతాజ్ భేగం చెత్త సేకరణ బుట్టలను గ్రామంలోని మహిళలకు,పురుషులకు అందజేసి తడి చెత్త,పొడి చెత్తలను చెరో బుట్టలలో నింపి గ్రామ పారిశుధ్య కార్మికుల తోపుడు బండిలో వేస్తే సేకరించిన చెత్తను చెత్త కేంద్రంలో వేసి చెత్త ద్వారా సంపదను తయారీ చేయవచ్చని తెలియజేశారు.అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో చెత్త నుండి సంపధను కచ్చితంగా తయారు చేయాలని గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అమీనా,రాంకొండ గ్రామ ప్రజలు కురువ చాణిక్య,మల్యాల బోయ లాలప్ప, కురువ శ్రీనివాసులు,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మార్చిక్కం మహేష్, బజారి, మోహన్,అనిత్,బోయ కాశిమ్,ఇమామ్, బోయ సిన్ని రామకృష్ణ,అనుమప్ప, గ్రామ ప్రజలు రైతులు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళాలో ఆకట్టుకున్న వినూత్న ఆగ్రోటిక్ సేంద్రీయ ఉత్పత్తులు

**ఆళ్లగడ్డ ఉదయంన్యూస్:**







నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ మేళా లో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులు తద్వారా మేలైన యాజమాన్య పద్ధతులను రైతుల దరి చేర్చడమే లక్ష్యంగా నిర్వహించిన కిసాన్ మేళాలో భాగంగా రైతన్నలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వినూత్న ఆగ్రోటెక్ మ్యూజియం శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ధన్ లా, నెల్లూరుఎస్ ఓ .సి హెచ్ వేణు, కావలి వై రామకృష్ణ, ఎస్ ఎస్ ఓ . శ్రీకాళహస్తి, గూడూరు ఎస్ ఓ .వినాయక కుమార్, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కిసాన్ మేళా ఎంతో ప్రయోజనకంగా సాగింది. ఆధునిక సాంకేతికత లాభసాటి వ్యవసాయం నిదానంతో వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి, సంస్థ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినూత్న ఆగ్రోటిక్ ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆధునిక పరికరాలు అన్నదాతల్లో కొత్త ఆలోచనలు రేపించాయి. రైతు సోదరులకు సమగ్ర వ్యవసాయ విధాన నమూనాను ఏ ఆర్ ఎస్ ప్రాంగణంలో శాస్త్రవేత్తల పరిశీలనకు ఉంచారు. ప్రస్తుత తరుణంలో రైతుకు ఇదంతా ప్రయోజకరమని శాస్త్రవేత్తలు చెప్పారు. లాభసాటి వ్యవసాయం చేకూరేలా వినుత్న వారి సేంద్రియ ఎరువులు ఎంతో ఉపయోగకరమన్నారు. పంటలకు ఏ తెగులు వచ్చినా ఏ మందులు ఎంత మోతాదులో వాడాలన్న వివరాలు, ఎరువుల పిచికారి తదితర అంశాలపై వివరించారు.

పంటల తెగుళ్లు తట్టుకుని అధిక దిగుబడి సాధించింది వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని

మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధన వ్యవస్థను బలోపేతం చేసేందుకే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు..

**ఉదయం న్యూస్ చాగలమర్రి,**



పాఠశాలల్లో విద్యాబోధన వ్యవస్థను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం క్లస్టర్ కాంప్లెక్స్ వ్యవస్థను రూపొందించడం జరిగిందని చాగలమర్రి మండల విద్యాశాఖ అధికారి 2 న్యామతుల్ల పేర్కొన్నారు. చాగలమర్రి మండలం పెద్ద భోదనం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిలో విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఎంఈఓ నేమతుల్ల సూచించారు. పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . బడి ఈడు పిల్లలు ప్రభుత్వ బడులలో చక్కగా చదువుకొని అభివృద్ధి సాధించేందుకు దోహదం చేయాలని పేర్కొన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో హాజరైన ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ కాత్యాయని, సి.ఆర్పీ వెంకటనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆశా తో పాటు మండలంలోని పెద్ద భోధనం, చింతలచెరువు, చాగలమర్రి జడ్పీ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తిరుచానూరులో టీటీడీ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతంగా ఉండవచ్చని టీటీడీ పారిశుద్ధ్య శాఖ యూనిట్ ఆఫీసర్ అమర్నాథరెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ క్రమంలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ పారిశుద్ధ్య సిబ్బంది స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను పారిశుద్ధ్య శాఖ సిబ్బంది అధికారులు చేశారు. ఆ తరువాత ఆలయ మాడవీధులలో , ఆలయ పరిసరాలలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా యూనిట్ ఆఫీసర్ అమర్నాథరెడ్డి మాట్లాడుతూ శ్యామల రావు ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఎక్కడైతే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయో అక్కడ దైవత్వం ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి భక్తులు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇందిరా సానిటరీ ఇన్స్పెక్టర్ తదితర పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లోఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లోగల మహాత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు.

ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు.డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు. కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆదోని దక్షిణ మండలం అధ్యక్షులుగా పి.మహబూబ్ భాష

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



ఆదోని భారతీయ జనతా పార్టీ పట్టణంలోని దక్షిణ మండలం అధ్యక్ష ఎన్నిక జరిగింది. ఈ రోజు జరిగిన ఎన్నికల్లో క్రాంతి నగర్ కాలనీకి చెందిన పి.మహబూబ్ భాష ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ఆదోని పట్టణ సౌత్ మండల అధ్యక్షుడుగా నాకు అవకాశం కల్పించిన మా నాయకుడు ఆదోని ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ పివి పార్థసారథి వాల్మీకి అన్నగారికి మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస గారికి, జిల్లా ప్రధానకార్యదర్శి ఉపేంద్ర గారికి, జిల్లా ఎన్నికల పరిశీలకులు దేశాయ్ చంద్రన్న గారికి మరియు భారతీయ జనతా పార్టీ పెద్దలకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో మలేకార్ ఆదోని 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, ఆదోని సెంట్రల్ అధ్యక్షుడు తోవి నాగార్జున,సాదాపురం మండల అధ్యక్షుడు ఉషారాజు మొదలైన వారు పాల్గొన్నారు.

## మినిమం టైంస్కేల్ సాధనకై ఫిబ్రవరి 16వ తేదీ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**




రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నంబర్ 2 ను సవరించి అందరికీ ఎంటిఎస్ అమలు చెయ్యాలని కోరుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి అందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏపీఐఐసి ఉద్యోగులు చే సదస్సు కరపత్రాలను ఆవిష్కరణ చేయండి జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐ.వెంకటేశ్వర రావు శాసన మండలి సభ్యులు, ఎవి నాగేశ్వరరావు జె.ఎ.సి చైర్మన్, కె.ధనలక్ష్మి శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్, కందారపు మురళి ప్రధాన కార్యదర్శి సి.ఐ.టి.యు, జి.చిన్నబాబు ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు హాజరు అవుతున్నారు. ఈ రోజు గోడ పత్రిక ఆవిష్కరణ

ఈసందర్భంగా మాట్లాడుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర, జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నష్టదాయకమైన జీవో నంబర్ 2ను సవరించి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు,సంస్థలు, యూనివర్సిటీలు, మరియు కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో నడుస్తున్న పథకాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు లందరికీ మినిమం ఆఫ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరుతున్నాం. సమాన వేతనం కల్పించడం ద్వారా ఉద్యోగుల జీవితాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు సతీష్ కుమార్, రాంబాబు, పవన్ పాల్గొన్నారు.

# దొంగ పట్టాలను సృష్టించి భూ దందాలు కబ్జా చేస్తున్న అన్నపరెడ్డి వెంకట లక్ష్మమ్మ పైచర్యలు తీసుకోవాలి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ చెన్నంపల్లి పొలం సర్వేనెంబర్ 17 69 /1 ప్లాట్ నెంబర్ 361 కనకదుర్గ 362 విలేఖరి కిషోర్ భార్యకు అన్నపురెడ్డి వెంకటలక్ష్ము మ్మ రెండు స్థలాలను అమ్ముకొని సర్వే నెంబర్ 1795/2 పక్క గృహము కూడా అన్నపరెడ్డి వెంకటలక్షుమ్మ పేరున లబ్ధి పొంది అది చాలక సర్వేనెంబర్ 1769/1 ప్లాట్ నెంబర్ 363 అన్నపురెడ్డి వెంకట లక్ష్మమ్మ పేరున దొంగ అనుబంధాలు తయారు చేసుకుని గంగసాని చిన్న సుబ్బారెడ్డికి అమ్మి నాది అదే కాకుండా 364.365 ప్లాట్ లను ఆక్రమించుటకు ప్రయత్నించినారు రెవెన్యూ రికార్డు ప్రకారం 363 ఓ రేలా అనురాధ పేరున ఉంటే 364 సంగటి చిన్నక్క పేరున365 ఉటుకూరు గంగమ్మ పేరున ఉంటే ఆ మూడు స్థలాలను గంగసాని చిన్న సుబ్బారెడ్డి మరియు అన్నపురెడ్డి వెంకట లక్షుమ్మ గతంలో ఆక్రమించుకున్నటుకు ప్రయత్నించగా పట్టాదారులైన సంగటి చిన్నక్క ఓ రెలా అనురాధ కైపు బాబు రెవెన్యూ అధికారులకు తెలియపరచగా రెవెన్యూ డివిజనల్ అధికారి గారి విచారణలో ఉండగా ఆ విచారణలో అన్నపురెడ్డి వెంకటలక్ష్మి పేరున అనుబంధాలు దొంగవి అని తేలినది వారికి ఆర్డిఓ గారు వారిపై కేసులు కూడా పెడతానని హెచ్చరించారు అందుకు గంగ సాని చిన్న సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు అక్కడ విచారణ జరుగుతుండగా అక్కడ కూడా వారికి న్యాయం జరగదని డైరెక్టుగా జెసిబి తెచ్చి స్థలమును ఆక్రమించుటకు ప్రయత్నించగా మండల రెవెన్యూ అధికారులకు మరియు విఆర్ఓ గారికి మరియు పోలీసులకు 112 తెలియపరచగా పోలీసులు ఇరువురిని బద్వేల్ అర్బన్ పోలీసు సిఐ గారి వద్దకు రమ్మన్నారు కైపు బాబు మరియు సంగటి చిన్నక్క కలసి సిఐ గారి దగ్గరికి వెళ్లి మా దగ్గర ఉన్న కోర్టు నందు మరియు ఆర్డీవో కోర్టు నందు విచారణలో ఉంది అని చెప్పగా అందుకు సీఐ గారు కోర్టులో ఉంది కానీ వాళ్లు పని చేసుకోవచ్చని చేసుకోవచ్చని గాని చేసుకోకూడదని గాని ఏమైనా మీకు ఆధారాలు ఉన్నాయా అవి చూపించండి లేదంటే అన్నపరెడ్డి వెంకట లక్ష్మమ్మ మరియు గంగసాని చిన్న సుబ్బారెడ్డి వారి పనులు ఆఫ్ చేయడానికి మీకు ఏమీ అధికారం అని మమ్మల్ని వీళ్ళనుగా మాట్లాడి నారు ఈ విషయం బద్వేల్ మండల రెవెన్యూ అధికారి గారికి తెలియపరచగా వారు సర్వే నెంబర్ 1769/1 ప్లాట్ నెంబర్ 363.364. ప్లాట్ ల నందు కట్టడాలు కట్టకూడదు ఈ కోర్టులో ఉన్నదని మరియు ఆర్డీవో కోర్టులో ఉన్నదని మాకు ఒక లెటర్ ఇచ్చారు అన్నపురెడ్డి వెంకటలక్ష్మి కు ప్రభుత్వం ఎన్ని పట్టాలిస్తున్నది ఒక మనిషికి ఒకటే పట్టేస్తారు కానీ అన్నపురెడ్డి వెంకటలక్ష్మి మ్మ కు 361 362 మరియు 17 95/2 నందు పక్కా గృహము ఇవ్వడం అందులో అన్నమయ్య జిల్లా సమాచార శాఖ లో సబర్నెంట్గా ఉద్యోగం ఉన్నది పై అధికారులు స్పందించి ఈమెపై చర్యలు తీసుకొని ఈమె వెనుకో గ్యాంగ్లను అరికట్టి ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది

# అయ్యయ్యో జగన్ కు మద్దతేది..?

**అమరావతి, ఉదయం న్యూస్**



అధికారంలో ఉన్నప్పుడు అడ్డమైన పనులు చేసి ఇప్పుడూ అయ్యయ్యో అంటే ఎవరూ మాత్రం సానుభూతి ప్రకటిస్తారు, ఐదేళ్లు ఫ్యాక్షన్ రాజకీయాలకు ఏపీని అడ్డాగా మార్చిన జగన్, అధికారం కోల్పోయాక న్యాయం, చట్టం అంటూ మాట్లాడుతున్నారు. వంశీ అరెస్ట్ అన్యాయమని అక్రమమని వాదిస్తున్నారు. అయినా, ఏవైపునుంచి వంశీ అరెస్ట్ పై వైసీపీకి కనీస మద్దతు లభించడం లేదు.

గన్నవరం టీడీపీ ఆఫీసు పై దాడి కేసులో ఫిర్యాదు దారుడైన సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ అరెస్ట్ ను జగన్ ఖండించేశారు. రాజ్యాంగం గురించి హితబోధ చేశారు. వంశీని అరెస్ట్ చేయడం రాజ్యాంగానికి తూట్లు పొడవటం అని అసంబద్ధమైన ట్వీట్ చేశారు. ఆయన ట్వీట్ చూసిన వారంతా రాజ్యాంగం, న్యాయం, చట్టం వైసీపీ హయాంలో అమలయ్యాయా అని ప్రశ్నిస్తున్నారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారిని, రౌడీయిజం చేసే నేతలను ఇంకా ప్రోత్సహిస్తున్నారు. వంశీ లాంటి నేతల వ్యాఖ్యలు వైసీపీ కొంప ముంచాయని వాస్తవం బయటపడినా. జగన్ మాత్రం వాటిని అంగీకరించే పరిస్థితిలో కనిపించడం లేదు. నేను మొనార్క్ నన్నెవరూ మార్చలేరు, అనే తరహాలో వ్యవహరిస్తున్నారు. దీంతో జగన్ ఇంకెప్పుడూ మారు తారోనని వైసీపీ క్యాడర్ సైతం నిట్టూరుస్తోంది.

# సీఎం చంద్రబాబు గేమ్ స్టార్ట్ చేశాడా..?

**అమరావతి, ఉదయం న్యూస్**



వల్లభనేని వంశీ ఆరు నెలలుగా డైలీ ఎపిసోడ్‌గా రేపో మాపో అరెస్ట్ అన్నట్లు గా కొనసాగిన వ్యవహారం కాస్త. క్లైమాక్స్ వచ్చింది. ఫైనల్‌గా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీని కీలక సెక్షన్లు పెట్టి బుక్ చేసి జైలుకు కూడా పంపించారు. టీడీపీ ఆఫీస్ మీద దాడి కేసులో బెయిల్ మీదున్న వంశీని అదే కేసులో చిన్న ట్విస్ట్ ఇచ్చి మూసేశారు.

టైమ్ చూసి మరీ ఎప్పటి నుంచో హాట్ టాపిక్‌గా ఉన్న వంశీ ఎపిసోడ్‌ను తెరమీదకు తెచ్చారు. ఇక వాట్ నెక్స్ట్ అన్నదే ఇంట్రెస్టింగ్‌గా మారింది. వంశీ అరెస్ట్‌తో మిగతా వాళ్లలో గుబులు మొద లైందా? కూటమి సర్కార్ అసలు గేమ్ స్టార్ట్ చేసిందా?

ఏపీ పాలిటిక్స్ ఒక్కసారిగా హైవోల్టేజ్ హీట్‌కు చేరుకున్నాయి. అధికార కూటమి దూకుడుతో మరోసారి పొలిటికల్ వెదర్ కాక పుట్టిస్తోంది. ఎలాంటి హడావుడి, హంగామా లీకులు లేకుండా తెల్లారే సరికే ఓ కీలక నేత అరెస్ట్ వార్త సంచలనం రేపింది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పొద్దు పొద్దున్నే పోలీస్ కారు ఎక్కించేశారు.

గత సర్కార్ హయాంలో ఓవరాక్షన్ చేశారని ఆడ, మగ తేడా లేకుండా అడ్డగోలుగా మాట్లాడారని, ఆరోపణలు ఉన్న వాళ్లంతా కూటమి సర్కార్ అధికా రంలోకి రాగానే సైలెంట్ అయిపోయారు.

కట్ చేస్తే సడెన్‌గా ఫోకస్ వంశీ వైపు టర్న్ చేశారు.

కేసులు నమోదు అవుతుం డటంతో ముందస్తు బెయిల్ కూడా తెచ్చుకున్నారు. అయితే రెండు మూడు నెలలుగా పెద్దగా అరెస్టులు, సర్కార్ యాక్షనేం లేకుండా పోయింది.

దీంతో తమ మీదున్న కేసుల్లో ఇప్పట్లో అరెస్ట్ అయ్యే అవకాశం లేదనుకున్న వాళ్లంతా మెల్లిగా రోడ్డెక్కడం స్టార్ట్ చేశారు. కాస్త హడావుడి కూడా చేయడం మొదలెట్టారు.

నిజానికి గత ఆరు నెలలుగా వల్లభనేని వంశీ అరెస్ట్‌పై ఎన్నో ఊహాగా నాలు వినిపించాయి. ఏ క్షణంలోనైనా వంశీని కమ్మేయడం ఖాయమన్న టాక్ వినిపించింది. కానీ టైమ్ చూసి ఏ పొలిటికల్ హడావుడి లేని టైమ్‌లో కూటమి సర్కార్ సడెన్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చిందన్న చర్చ నడుస్తోంది.

# మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన మలేరియా జోనల్ అధికారి

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం రోజున మలేరియా జోనల్ అధికారి అకస్మికంగా తనిఖీ చేశారు.మలేరియా సీజనల్ వ్యాధులకు సంబంధించి రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు,సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని,దోమకాటు వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన పెంచాలని,దోమలు పుట్టకుండా,కుట్టకుండా జాగ్రత్తలు తెలుపాలని మరియు ఆర్డిటి కిట్ల ద్వారా ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరం వచ్చిన వారి ఇంటి వద్దకే వెళ్లి మలేరియా టెస్ట్ నిర్వహించి ఇంటి వద్దనే చికిత్సలు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ రాగిణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,సూపర్వైజర్లు కృష్ణమ్మ, సూర్యనారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్,ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాలపాడు పి హెచ్ సి లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్,**




ఫిబ్రవరి 15 : స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ డాక్టర్. ప్రవీణ్ రెడ్డి, డాక్టర్. నాగిరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి, కొత్తపల్లి గోపాల్, సురేష్, కట్టుబడి జానీ భాష, మోజాల యలమంద, వేమవరపు జాన్ బి, దాచేపల్లి జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటమి ఖాయం వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే:

**సంగారెడ్డి ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో మార్పు రాలేదు.. మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే పరిపాలన మాత్రం అలానే ఉంది అని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గేలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు.

హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించ లేదన్నారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బ తీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా, అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# సైన్స్ డ్రామా ఫెస్టివల్, అన్వేషణ్ ల గోడపత్రికలు ఆవిష్కరణ

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఛాంబర్ లో “సైన్స్ డ్రామా ఫెస్టివల్” , రామయ్య యూనివర్సిటీ వారి “అన్వేషణ” గోడ పత్రికలనూ వర్సిటీ విసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు చేతుల మీదగా ఆవిష్కరణ జరిగింది. ఫిబ్రవరి 20, 21న కర్ణాటక రాష్ట్రంలోని రామయ్య విశ్వవిద్యాలయం నందు సాంస్కృతిక అంశాలలో ప్రతిభావంతులను గుర్తించుటకు “అన్వేషణ్” కార్యక్రమ గోడపత్రికనూ, ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ డే సందర్భంగా “సైన్స్ డ్రామా ఫెస్టివల్” గోడపత్రికను ఆవిష్కరించారు. డైరెక్టర్ ఆఫ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ రెండు కార్యక్రమాలలో “విద్యార్థి – కళాకారులు” పాల్గొని విజయం సాధించాలని వర్సిటీ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఎన్ సి రాయుడు, ఆచార్య మురళీధర్, కోఆర్డినేటర్స్ డా. పత్తిపాటి వివేక్, డా పాకనాటి హరికృష్ణ పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ బీసీ కాదు.. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాజీ సీఎం కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారుబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.

హైదారాబాద్ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అగ్ర రాజకీయ నేతలంతా యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శివచరణ్ బాధ్యతలు స్వీకరించారు.హనుమం తరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్‌లో పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా అక్కడి నుంచే వచ్చారని పేర్కొన్నారు. రాజకీయాలకు యూత్ కాంగ్రెస్ అనేది మొదటి మెట్టని ఆయన చెప్పుకొచ్చారు. పదవులు వచ్చినా, రాక పోయినా కాంగ్రెస్ శ్రేణులు మాత్రం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. పేదల ఆత్మగౌరవం కోసం ఇళ్లు కట్టిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేశారు. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇస్తాం. ఫ్లెక్సీలు కట్టి దండాలు పెట్టేవారికి పదవులు రావు. ఢిల్లీ నుంచి కాదు.. గల్లీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇస్తాం. దేశంలోనే ఎవరూ చేయనంత రుణమాఫీ తెలంగాణ రైతాంగానికి చేశాం.

భూమి లేని వారికీ రూ.12 వేలు ఇస్తున్నాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించాం. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్నికల్లో డబ్బుతో ఎవరూ గెలవలేరు. మేము ప్రజాభిమానంతో గెలిచాం. డబ్బులే గెలిపిస్తాయంటే కేసీఆర్‌కు 100 సీట్లు వచ్చి ఉండేవి. కొడితే గట్టిగా కొడతామని కేసీఆర్ అంటున్నారు. కేసీఆర్‌ను కొట్టాలంటే కేటీఆర్, కవిత, హరీశ్‌నే కొట్టాలి. కేసీఆర్‌ను కేటీఆర్ ఓడించారు, కేజ్రీవాల్‌ను కవిత ఓడించింది. కల్వకుంట్ల కుటుంబం అవినీతి చూసే ప్రజలు బుద్ధి చెప్పారు. దేశంలో కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది.

కులగణన, ఎస్సీ వర్గీకరణపై పక్కాగా చేసిన మా లెక్కను తప్పంటారా. కేసీఆర్ ఒక్క రోజే సర్వే చేసి కాకిలెక్కలు చూపించారు. చెట్ల మీద విస్తరాకులు కుట్టినట్టుగా గతంలో సర్వే చేశారు. తెలంగాణలో జీవించే హక్కు కేసీఆర్‌కు లేదు. గ్యాంబ్లర్స్ అంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కులాల లెక్కలు ఎప్పటికీ తేలకూడదనే ఆ పార్టీ నేతలు పన్నాగం పన్నుతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు తెలిసి, బలిసి సర్వేలో పాల్గొనలేదు. జనాభా లేకపోయినా రావులంతా పదవులు పంచుకున్నారు. బీసీలు ఆ లెక్కలు అడుగుతారనే అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన నా కోసం కాదు. క్రమశిక్షణ కలిగిన సీఎంగా కులగణన చేయించాం. దొంగ లెక్కలు చెప్పాలనుకుంటే మా కులాన్ని ఎక్కువ చూపించేవాళ్లం. బీసీ కులగణనకు రెండో విడత కూడా అవకాశం ఇచ్చాం.

ప్రధాని నరేంద్ర మోదీ బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. 2002 వరకు మోదీది ఉన్నత వర్గమే. ఆయన గుజరాత్ సీఎం అయ్యాక తన కులాన్ని బీసీల్లో కలిపారు. అన్నీ తెలుసుకునే మోదీ కులం గురించి మాట్లాడుతున్నా. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును సామాజిక బహిష్కరణ చేయాలని తీర్మానం చేశాం. లెక్కల్లో పాల్గొనాలని కేసీఆర్, కేటీఆర్ ఇళ్ల ముందు డప్పు కొట్టండి అని అన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు




**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 15 :**



బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తిని భావితరాలకు అందించటానికి, ఆయన జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తూ, వాడవాడలా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలతో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డు తండా కూడలిలో ఉన్న విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు ఇన్చార్జ్ జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, బూత్ కన్వీనర్ మూడవత్ సామా నాయక్, మాజీ కౌన్సిలర్ వడితే రంగనాయక్, రాంజా నాయక్, ధాకూ నాయక్, శేఖర్ నాయక్, బాణావత్ చందు నాయక్, నరసింహ నాయక్, కుమార్ నాయక్, తెల్లబాటి శ్రీను, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసిన బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసిన బద్వేలు ఇంచార్జి రితీష్ రెడ్డి బద్వేల్ లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు.ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# ఏపీలో బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. ఇప్పట్లో చికెన్ లేనట్లే..!

ఏపీలోని గిరిజన గురుకులాలు, ఈఎంఆర్ఎస్ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా స్కూళ్లల్లో చికెన్ వడ్డించటం నిలిపివేసింది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో ఆయా స్కూళ్లల్లో చికెన్ వడ్డించటం తాత్కాలికంగా నిలిపివేస్తూ ఏపీ గురుకులాల కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందన్నారు. మరోవైపు చికెన్ బదులుగా వారికి పండ్లు, స్వీట్లు, వెజ్ కర్రీలు ఆహారంలో అందించాలని గురుకులాల సెక్రటరీ ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ కారణంగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోతున్న సంగతి తెలిసిందే. ఉభయ గోదావరి జిల్లాల్లో ఈ బర్డ్ ఫ్లూ కేసులు వెలుగు చూశాయి. దీంతో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. చికెన్ రేట్లు కూడా బాగా తగ్గిపోయాయి. అయితే బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో చికెన్ వడ్డించటం తాత్కాలికంగా నిలిపివేశారు. రాష్ట్రంలోని గిరిజన గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లోని విద్యార్థులకు తాత్కాలికంగా చికెన్ వడ్డించటం నిలిపివేస్తున్నట్లు

**బర్డ్ ఫ్లూ కారణంగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోతున్న సంగతి తెలిసిందే. ఉభయ గోదావరి జిల్లాల్లో ఈ బర్డ్ ఫ్లూ కేసులు వెలుగు చూశాయి. దీంతో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. చికెన్ రేట్లు కూడా బాగా తగ్గిపోయాయి. అయితే బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో చికెన్ వడ్డించటం తాత్కాలికంగా నిలిపివేశారు.**

గురుకులాల కార్యదర్శి సదా భార్గవి ఆదేశాలు జారీ చేశారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చికెన్ బదులుగా విద్యార్థులకు పండ్లు, వెజ్ కర్రీ, స్వీట్లు అందించాలని అధికారులను గురుకులాల సెక్రటరీ ఆదేశించారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 171 గిరిజన గురుకులాలు, 28 ఈఎంఆర్ఎస్ స్కూళ్లు ఉన్నాయి. ఈ స్కూళ్లల్లో వేల మంది విద్యార్థులు చదువుకుంటూ ఉన్నారు. ప్రభుత్వ ఆహార ప్రణాళికలో భాగంగా వీరికి ఆహారంలో చికెన్ కూడా వడ్డిస్తూ ఉన్నారు.



అయితే ఏపీలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదవడంతో పాటుగా మనుషులకు కూడా విస్తరించే ప్రమాదం ఉందన్న కారణంతో ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వీరికి చికెన్ వడ్డింపును నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు చికెన్ వడ్డించరాదని గురుకులాల కార్యదర్శి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అయితే విద్యార్థులకు పోషకాహార సమస్యలు తలెత్తకుండా చికెన్ బదులుగా వెజ్ కర్రీలు, పండ్లు, స్వీట్లు అందించాలని స్పష్టం చేశారు.

మరోవైపు ఐదు గ్రామాల్లోని ఏడు ప్రాంతాల్లో ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (బర్డ్ ఫ్లూ) కేసులు గుర్తించారు. ఏలూరు, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాలకు వైరస్ విస్తరించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నియంత్రించే చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం కూడా ఇప్పటికే కంటైన్‌మెంట్ జోన్లకు అధికార యంత్రాంగాన్ని తరలించింది. కంటైన్మెంట్ జోన్లపై ప్రత్యేక నిఘా ఉంచింది. ఇక్కడి నుంచి వైరస్ ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు ఏపీలో బర్డ్ ఫ్లూ కారణంగా ఇప్పటి వరకూ సుమారుగా ఐదు లక్షల కోళ్లు చనిపోయినట్లు అధికారులు అంచనా.

## గుడిలో రూ.5 కోసం కక్కుర్తిపడితే రూ.5లక్షల 20వేలు కట్టాల్సి వచ్చిందిగా..

రూ.5 కోసం చూసుకుంటే ఏకంగా రూ.5 లక్షల 20వేలు నెత్తిన పడ్డాయి. ఓ లాయర్ అన్నవరం ఆలయానికి వెళ్లారు.. దర్శనానికి వెళుతూ తన మొబైల్ డిపాజిట్ కేంద్రంలో ఇచ్చారు. దర్శనం తర్వాత తిరిగి వచ్చారు.. తన మొబైల్ ఇవ్వమంటే రూ.10 చెల్లించాలని అక్కడి సిబ్బంది చెప్పారు. రూ.5 తీసుకోవాల్సింది.. రూ.10 వసూలు చేయడంపై లాయర్ ప్రశ్నించారు.. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించడంతో.. కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.

అన్నవరం రూ.5లక్షల జరిమానా

కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుము వసూలు చేస్తున్న మొబైల్ డిపాజిట్ కౌంటర్ కాంట్రాక్టర్‌కు రూ.5లక్షల భారీ జరిమానా విధించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరం తీర్పు వెల్లడించింది. గతేడాది నవంబర్ 3న కాకినాడకు చెందిన న్యాయవాది జల్లిగంపల లక్ష్మీనారాయణ అన్నవరం వెళ్లారు. ఆలయంలోని ఓ డిపాజిట్ కేంద్రంలో మొబైల్ ఉంచారు. స్వామిని దర్శనం చేసుకున్న తర్వాత మొబైల్ తీసుకునేందుకు డిపాజిట్ కేంద్రం దగ్గరకు వెళ్లారు. అక్కడి డిపాజిట్ కేంద్రంలో రూ.10 చెల్లించాలని సిబ్బంది చెప్పారు. అయితే అక్కడ రూ.10 అని బోర్డుపై ఎందుకు రాయలేదని లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. వెంటనే ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు.. వారి నుంచి స్పందన లేకపోవడంతో డిసెంబర్ 4న కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరానికి ఫిర్యాదు చేశారు. అయితే రూ.5 వసూలు చేసేందుకే అనుమతి ఉన్నట్లు గుర్తించారు. విచారణ జరిపిన వినియోగదారుల ఫోరమ్.. లక్ష్మీనారాయణ దగ్గర నుంచి అదనంగా వసూలు చేసిన రూ.5తో పాటు మానసిక క్షోభకు రూ.15 వేలు, కోర్టు ఖర్చులకు రూ.5 వేలు చెల్లించాలని ఆదేశించారు. సదరు గుత్తేదారు.. అన్నవరం దేవస్థానానికి రూ.5 లక్షలు జరిమానా చెల్లించాలని ఫోరం అధ్యక్షుడు సీహెచ్.రఘుపతి వసంతకుమార్, సభ్యులు చెక్కా సుశీ, చాగంటి నాగేశ్వరరావు తీర్పు ఇచ్చారు.

అంతర్వేదిలో గ్రామోత్సవం

అంతర్వేదిలో దేవదేవుడు శ్రీదేవి, భూదేవి సమేతంగా కదలివచ్చి జల విహారం చేశారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తులను పుష్పక వాహనంపై కొలువుదీర్చి గోవింద నామస్మరణలతో గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి ఉత్తరాన నిర్మించిన కొలనులో హంస వాహనంపై ఉత్సవమూర్తులను రాత్రి 7 గంటలకు ఆశీనులను చేయగా.. స్వామి, అమ్మవార్ల విహారం కనులపండువగా సాగింది. తర్వాత ఉత్సవమూర్తులను ఆలయానికి తీసుకొచ్చి రాత్రి 9 గంటలకు తిరుమంజన, దర్పణ, ధూప సేవలు, పుష్పయాగం నిర్వహించారు. పవళింపు సేవతో దివ్య కల్యాణోత్సవాలు పరిపూర్ణమయ్యాయి. ప్రధానార్చకులు పాణింగిపల్లి శ్రీనివాసకిరణ్, పండితులతోపాటు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఆలయ ఛైర్మన్ కుమారరామగోపాల రాజాబహద్దూర్, ఉత్సవ సేవా కమిటీ ఛైర్మన్ బాలాజీ, సభ్యులు పాల్గొన్నారు.

## ఉచితానికి కూడా డబ్బులు,. హైదరాబాద్ భక్తులకు టోపీ!

తిరుమల శ్రీవారి సేవ టోకెన్లలో కొత్త తరహా మోసం వెలుగు చూసింది. మధ్యవర్తులను నమ్మవద్దంటూ టీటీడీ ఎన్నిసార్లు చెప్తున్నా.. భక్తులకు ఆ విషయాన్ని మర్చిపోతున్నారు. దళారులను ఆశ్రయించి మోసపోతున్నారు. హైదరబాద్‌కు చెందిన కొంతమంది భక్తులు తిరుమల శ్రీవారి సేవ చేసుకుందామని భావించారు. టికెట్లు బుక్ కాకపోవటంతో కృష్ణారావు అనే వ్యక్తిని ఆశ్రయించారు. అతను ఒక్కొక్కరి నుంచి రూ.800 చొప్పున వసూలు చేశాడు. తీరా తిరుమలకు చేరుకున్న తర్వాత శ్రీవారి సేవ ఉచితమనే విషయం భక్తులకు తెలిసింది. దీంతో కృష్ణారావుపై అధికారులకు ఫిర్యాదు చేశారు.

తిరుమల శ్రీవారి సేవకు సంబంధించిన టోకెన్లలో మోసం వెలుగు చూసింది. కృష్ణారావు అనే వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన 14 మంది భక్తులను మోసం చేశారు. ఒక్కొక్కరి నుంచి 800 రూపాయలు చొప్పున వసూలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన కొంతమంది తిరుమల శ్రీవారికి సేవ చేయాలని అనుకున్నారు. శ్రీవారి



సేవ కోసం టికెట్లు బుక్ చేసుకునే ప్రయత్నం చేయగా.. బుక్ కాలేదు. దీంతో కృష్ణారావు అనే వ్యక్తిని ఆశ్రయించారు. అయితే తిరుమలకు వచ్చిన తర్వాత కానీ వారికి అసలు నిజం బోధపడలేదు. తిరుమలకు వచ్చిన తర్వాత శ్రీవారి సేవ ఉచితమని వారికి తెలిసింది. దీంతో శ్రీవారి సేవ కోసం తమ వద్ద నుంచి కృష్ణారావు అనే వ్యక్తి రూ.800 చొప్పున వసూలు చేశారంటూ టీటీడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో టీటీడీ విజిలెన్స్ అధికారులు ఈ విషయాన్ని పోలీసులకు చేరవేశారు. విజిలెన్స్ అధికారుల ఫిర్యాదుతో కృష్ణారావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణారావు శ్రీవారి సేవ టోకెన్లు, ఇతర దర్శన టికెట్లు కూడా భక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం

తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో నలుగురు అరెస్టైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోంది. అందులో భాగంగానే నలుగురు నిందితులను అరెస్ట్ చేసింది. వీరికి తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కేసులో భోలేబాబా డెయిరీ మాజీ డైరెక్టర్లు విపిన్ జైన్, పోమిల్ జైన్, ఏఆర్ డెయిరీ ఎండీ రాజశేఖరన్, శ్రీవైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాను సిట్ అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా.. కోర్టు ఐదురోజులు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

ఈ నేపథ్యంలోనే ఈ నలుగురు నిందితులకు శుక్రవారం ఉదయం రుయా ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం తిరుపతిలోని సిట్ కార్యాలయానికి తరలించారు. కస్టడీ సమయంలో సిట్ అధికారుల బృందం వీరిని విచారించనుంది. పలు అంశాలపై వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయనుంది. ఫిబ్రవరి 18వ తేదీతో నలుగురి కస్టడీ ముగియనుంది. మరోవైపు తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారం అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. ఈ బృందంలో సీబీఐ అధికారులు, రాష్ట్ర పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారి సభ్యులుగా ఉన్నారు.

## ఐదు జీబీఎస్ కేసులు.. ఆరోగ్యశాఖ అలర్ట్..



ఏపీలో గులియన్ బారీ సిండ్రోమ్ కేసులు పెరిగాయి. ఫిబ్రవరిలోనే ఏడు కేసులు వెలుగుచూశాయి. వీరిలో ఇద్దరు కోలుకుని డిశ్చార్జయ్యారు. మరో ఐదుగురు గుంటూరు సర్వజన ఆస్పత్రిలో (జీజీహెచ్) చికిత్స పొందుతున్నారు. అయితే ఒక్క నెలలోనే ఏడు జీబీఎస్ కేసులు నమోదు కావటంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు గుంటూరు జీజీహెచ్ ఆస్పత్రిని సందర్శించారు. రోగుల పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జీబీఎస్ కేసుల చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో గులియన్ బారీ సిండ్రోమ్ కేసులు ఐదుకు చేరాయి. గులియన్ బారీ సిండ్రోమ్‌తో బాధపడుతూ ఐదుగురు రోగులు గుంటూరు గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో (జీజీహెచ్)లో చేరారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఏపీ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. కేసులు పెరిగిన నేపథ్యంలో చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా గుంటూరు జీజీహెచ్ ఆస్పత్రి వర్గాలను ఆదేశించింది. జీబీఎస్ అరుదుగా వస్తుందంటున్న వైద్యులు.. అయితే సకాలంలో చికిత్స తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని చెప్తున్నారు.

జీబీఎస్ వ్యాధితో బాధపడుతూ గుంటూరు జీజీహెచ్‌లో ప్రస్తుతం ఐదుగురు చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండగా.. మరో ముగ్గురు కోలుకుంటున్నారు. మరో ఇద్దరు కోలుకుని డిశ్చార్జయ్యారు. మరోవైపు జీబీఎస్ కేసులు ఆకస్మికంగా పెరగడంపై ఏపీ ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. పరిస్థితిని అంచనా వేయడానికి, రోగుల ఆరోగ్యం గురించి ఆరా తీయడానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు శుక్రవారం జీజీహెచ్ ఆస్పత్రిని సందర్శించారు. జీజీహెచ్‌లోని రోగులు, వైద్యులతో మాట్లాడారు. జీజీహెచ్ సూపరిటెండెంట్ రమణ యశస్వితో భేటీయైన ఆయన.. జీబీఎస్ రోగుల కోసం అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

మరోవైపు జీబీఎస్ కేసుల గురించి భయపడాల్సిన అవసరం లేదని జీజీహెచ్ సూపరిటెండెంట్ రమణ యశస్వి తెలిపారు. సకాలంలో వైద్యచికిత్స తీసుకుంటే కోలుకోవచ్చని చెప్తున్నారు. చేతులు లేదా కాళ్ళలో అకస్మాత్తుగా కీళ్ల నొప్పులు లేదా పక్షవాతం వంటి సూచనలు కనిపించిన వెంటనే రోగులు ఆస్పత్రులకు వస్తే.. సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. మరోవైపు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురు గుంటూరుకు చెందిన వారు కాగా.. మరో ఇద్దరు కర్నూలు, నరసరావుపేటకు చెందినవారని వర్గాలు వెల్లడించాయి.మరోవైపు గతంలోనూ కొన్ని జీబీఎస్ కేసులు నమోదైనట్లు ఆస్పత్రి సూపరిటెండెంట్ చెప్తున్నారు. అయితే ఫిబ్రవరిలోనే ఏడు కేసులు నమోదు కావడంతో అప్రమత్తమైనట్లు తెలిపారు. వ్యాధి సోకిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.. వారిలో ఒకరు వెంటిలేటర్‌పై, మరొకరికి ఐసీయూలో ఉన్నట్లు వెల్లడించారు. మరో ముగ్గురు వార్డులో చికిత్స పొందుతున్నారని తెలిపారు. జీబీఎస్ సిండ్రోమ్ రోగనిరోధకశక్తికి సంబంధించినదిగా తెలిపిన గుంటూరు జీజీహెచ్ సూపరిటెండెంట్.. ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్స్ వచ్చి తగ్గిన కొన్నిరోజులకు ఈ వ్యాధి సోకుతోందన్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఇది నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతోందని వివరించారు. జీబీఎస్ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకదని క్లారిటీ ఇచ్చారు.

## తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్లాంట్..

ఆంధ్రప్రదేశ్‌లో తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభించనుంది. కర్నూలు జిల్లా జొన్నగిరి ప్రాంతంలో ఇది ఏర్పాటు కానుంది. ఫిబ్రవరి 18వ తేదీన దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నారు. అనంతరం బంగారం మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. జియోమైసూర్, డెక్కన్ గోల్డ్‌మైన్స్ లిమిటెడ్ గోల్డ్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ కోసం ఇప్పటికే విజయవంతంగా ట్రయల్స్ పూర్తి చేశాయి. ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 750 కిలోల బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు రావాల్సి ఉంది. అలాగే పర్యావరణ అనుమతులు వచ్చిన తర్వాత మూడు నెలల్లోగా కార్యకలాపాలు ప్రారంభించాలనే లక్ష్యంతో ఉన్నారు.

ఏపీలో తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. కర్నూలు జిల్లాలోని జొన్నగిరి ప్రాంతంలో ఈ బంగారం మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 18వ తేదీన ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుంది. ఈ ప్లాంట్ కోసం జియోమైసూర్ అండ్ డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ రెండేళ్ల నుంచి పైలెట్ ప్రాజెక్టు పనులు చేపట్టాయి. ఎట్టకేలకు త్వరలోనే ఈ ప్లాంట్ ద్వారా కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఇక జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్లాంట్ కోసం ఏపీ ప్రభుత్వం ఈ నెలలోనే ప్రజాభిప్రాయాన్ని సేకరించనుంది. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత పర్యావరణ అనుమతులు లభిస్తే.. మూడు నెలల్లోగా ఈ ప్లాంట్ నుంచి బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరోపైపు ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 750 కేజీల బంగారం ఉత్పత్తి చేయాలని ఈ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

1994లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లాలో బంగారం నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. అనంతరం ఈ బంగారం తవ్వితీసేందుకు ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించారు. అయితే భారీగా పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందనే కారణంతో ప్రైవేట్ కంపెనీలు ముందుకు రాలేదు. ప్రాథమిక అధ్యయనాలు జరపడానికి కూడా భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందనే కారణంతో వెనకడుగు వేశాయి. అయితే 2005లో కేంద్రం మైనింగ్ లీజ్ ప్రక్రియను సులభతరం చేసింది. ఓపెన్ లైసెన్సింగ్ పాలసీ తెచ్చింది. అనంతరం మరోసారి ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానించారు. ఈ క్రమంలోనే బెంగళూరుకు చెందిన జియోమైసూర్ సర్వీసెస్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. 2013లో జొన్నగిరి



మండలంలో ట్రయల్స్ జరిపేందుకు ప్రాథమిక అనుమతి సంపాదించింది. అయితే పైలెట్ ప్రాజెక్టు చేపట్టేందుకు కావాల్సిన అన్ని అనుమతులు పొందడానికి సుమారు పదేళ్లు పట్టింది.

జియోమైసూర్ సర్వీసెస్ లిమిటెడ్‌లో భాగస్వామిగా ఉన్న డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కూడా ఈ ప్రక్రియలో భాగం పంచుకుంది. అనంతరం 1500 ఎకరాల భూమిని లీజుకు తీసుకున్నారు. అలాగే తుగ్గలి, మద్దికెర మండలాల్లో 750 ఎకరాల భూమిని కొనుగోలు చేసి.. 2021లో పైలెట్ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ఒక చిన్న ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకుని బంగారం వెలికితీత పనులు ప్రారంభించారు. సుమారు రెండేళ్ల పాటు పైలెట్ ప్రాజెక్టు పనులు చేపట్టిన తర్వాత ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా వాణిజ్యపరమైన కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు.

## మహిళల బ్యాంక్ అకౌంట్లలోకి డబ్బులు జమ..

గ్రామ/వార్డు సచివాలయాల్లో, తహసీల్దారు కార్యాలయాల్లో పౌర సరఫరాల అధికారుల్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. దీపం పథకం డబ్బులు బ్యాంకు అకౌంట్లలో జమ చేసినా.. గతంలో మొబైల్ నంబర్లు అకౌంట్‌లకు లింక్ కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 98శాతంమందికి డబ్బులు అకౌంట్‌లలో జమ చేశారు. మిగిలిన 2శాతం లబ్ధిదారులకు వివిధ కారణాలతో డబ్బులు జమ కాలేదని చెబుతున్నారు.

దీపం పథకం కింద లబ్ధిదారులు రూ.840 చెల్లించి సిలిండర్ బుక్ చేసుకుంటే ఆ డబ్బుల్ని ప్రభుత్వం తిరిగి వారి బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తోంది. ఇందులో కేంద్రం రూ.20 చొప్పున రాయితీ ఇస్తోంది.. మిగిలిన రూ.820 ఏపీ ప్రభుత్వం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికీ మొదటి సిలిండర్ బుక్ చేసుకోని వారు మార్చి 31వ తేదీలోగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు అధికారులు.

రాష్ట్రంలో మొత్తం 1.54 కోట్ల డొమెస్టిక్ వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి.. వీటిలో 1.08 కోట్ల కనెక్షన్లు ఉచిత సిలిండర్ పథకానికి అర్హులు. రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉన్నా.. ఆధార్ సమర్పించకపోవడం తో దీపం పథకానికి అర్హత పొందలేకపోయారు. గ్యాస్ కనెక్షన్‌తో ఆధార్ అనుసంధానం పూర్తి చేసుకున్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం తెలిపింది. దీపం పథకంలో మూడు ఉచిత సిలిండర్లు పొందాలంటే ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరి.. కనెక్షన్ కుటుంబంలో ఎవరి పేరుతోనైనా ఉండొచ్చు.. అయితే రేషన్ కార్డులో లబ్ధిదారుడి పేరు ఉండాలి.

ఒకవేళ భార్య పేరుతో రేషన్ కార్డు, భర్త పేరుతో గ్యాస్ కనెక్షన్ ఉన్నా దీపం పథకానికి అర్హులే. ఒక రేషన్ కార్డులో కుటుంబసభ్యుల పేరుతో రెండుకు మించి గ్యాస్ కనెక్షన్లు ఉన్నా ఒక్కదానికే రాయితీ వర్తిస్తుంది.

గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన దీపం కనెక్షన్లకు రాయితీ ఇస్తారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల రాయితీ డబ్బులు జమ కావాలంటే కచ్చితంగా అకౌంట్ ఈకేవైసీ పూర్తి చేయాలి. ఆన్‌లైన్, డీలర్ దగ్గర ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చు.

సిలిండర్ తీసుకున్న 48 గంటల్లోనే గ్యాస్ సంస్థలు రాయితీ డబ్బుల్ని లబ్ధిదారుల అకౌంట్‌లకు జమ చేస్తాయి.

## భర్త నరకం భరించలేక భార్య ఆత్మహత్య!

విశాఖపట్నం జిల్లా గోవిందపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. భర్త వేధింపులు భరించలేక ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. ఆన్‌లైన్‌లో పోర్న్ వీడియోలు చూస్తూ వాటికి బానిసగా మారిన భర్త.. అలాగే చేయాలంటూ బలవంతం చేయడంతో ఆ భార్య భరించలేకపోయింది. తీవ్ర మానసిక ఒత్తిడికి గురై.. ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చెప్తున్నారు. అయితే తన కుమార్తె వారిని అత్తింటివారే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు.

కాబోయే వాడి కోసం ఎన్నో కలలు కనింది. మూడు ముళ్ల బంధంతో ఒక్కటై వందేళ్ల బంధంపై ఎన్నో ఆశలు పెంచుకుంది. కానీ ఆమె ఆశలు అడియాసలు అయ్యాయి. భర్త కామవాంఛకు బలైపోయింది. అసహజ శృంగారం కోసం భర్త చేస్తున్న వేధింపులు భరించలేక.. అతనితో కలిసి జీవించలేక.. ఆ అభాగ్యురాలు బలవన్మరణానికి పాల్పడింది. విశాఖపట్నం జిల్లా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు చెప్తున్న వివరాల ప్రకారం.. నాగేంద్రబాబు అనే వ్యక్తికి గాజువాక ప్రాంతానికి చెందిన ఓ యువతితో 2024 మార్చిలో వివాహమైంది. ఈ పెళ్లిని పెద్దలు కుదిర్చారు.



నాగేంద్రబాబు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ ఉంటారు. పెళ్లైన కొన్ని రోజులు వీరి దాంపత్య జీవితం సుఖంగానే సాగింది.

ఆ తర్వాత నాగేంద్రబాబులోని అసలు మనిషి బయటకు వచ్చాడు. గత కొన్ని నెలలుగా భార్యను వేధించడం మొదలెట్టాడు. ఆన్ లైన్‌లో పోర్న్ వీడియోలు చూసే అలవాటున్న నాగేంద్రబాబు.. వాటికి బానిసగా మారిపోయాడు. పోర్న్ వీడియోల తరహాలోనే తనతో ఉండాలంటూ భార్యను వేధించడం మొదలెట్టాడు. అయితే ఆమె తిరస్కరిస్తూ వచ్చింది. చివరకు ఈ వేధింపులు ఎక్కువ కావటంతో వీటిని భరించలేక గురువారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు వెల్లడించారు. మరోవైపు బాధితురాలు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని డయల్ 100 ద్వారా పోలీసులకు చేరవేశారు. అయితే పోలీసులు ఘటనాస్థలికి చేరుకునే సరికి కుటుంబసభ్యులు ఆమెను గోపాలపట్నంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలోనే మృతురాలి తల్లిదండ్రులు శుక్రవారం ఉదయం గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త నాగేంద్రబాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు నాగేంద్రబాబుకు నరాల బలహీనత ఉన్నట్లు పోలీసులు చెప్తున్నారు. సామర్థ్యం పెంచుకునేందుకు ట్యాబ్లెట్లు వాడుతున్నారని చెప్తున్నారు. పోర్న్ వీడియోలు చూస్తూ ఆ విధంగా శృంగారం చేయాలని ఒత్తిడి చేయడంతోనే అతని భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చెప్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం





# ఇదీ రెబలోడి మేనియా

సలార్ సినిమాలోని ఫైట్లకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. రోజూ సలార్ పెట్టుకుని.. కాటేరమ్మ, కోల్ మైన్ ఫైట్లు చూసి రావడం అనేది రెబల్ ఫ్యాన్స్‌కి అలవాటు అంటూ మీమ్స్ వస్తుంటాయి. ఇక ప్రభాస్ సలార్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరుగా ఆడింది. కానీ అందులోని యాక్షన్ సీక్వెన్స్‌లు మాత్రం బ్లాక్ బస్టర్ అయ్యాయి. వీటికి నిదర్శనమే ఈ కాలేజ్ వీడియో అనేలా ఉంది. కాలేజ్‌లో స్టేజ్ మీద సలార్ ఫైట్‌ను స్టూడెంట్లు రీ క్రియేట్ చేశారు.

సోషల్ మీడియాలో ఎప్పుడు ఏది ఎలా ఎందుకు వైరల్ అవుతుందో చెప్పలేం. ఏ కంటెంట్ ఎవరికి ఎప్పుడు నచ్చుతుందో చెప్పలేం. ట్రెండ్‌ను క్రియేట్ చేయడం, ఫాలో చేయడం అన్నది సోషల్ మీడియాలో కామన్ అయింది. మామూలుగా కాలేజ్ ఈవెంట్లు అంటే స్టేజ్ మీద డ్యాన్సులు వేస్తుంటారు. కానీ ఓ కాలేజ్ స్టూడెంట్లు అయితే ఏకంగా సలర్ కోల్ మైన్ ఫైట్‌ను రీక్రియేట్ చేసే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఈ ప్రయోగం అందరినీ ఆకట్టుకుంటోంది.

ప్రభాస్ సలార్ సినిమా డైలాగ్స్ తక్కువ. యాక్షన్ ఎక్కువ. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్ సీక్వెన్స్, కట్స్ సలార్‌లో కనిపిస్తాయి. అయితే సలార్ వెయ్యి కోట్లు కలెక్ట్ చేస్తుందని అంతా భావించారు. కానీ ఇది ఉగ్రం మూవీకి రీమేక్ అని అందరికీ తెలియడంతో కాస్త డల్ అయింది. వెయ్యి కోట్లు అనుకున్న సలార్ కాస్తా ఆరు వందల కోట్ల వరకు మాత్రమే కలెక్ట్ చేసింది. దీంతో సలార్ రెండో పార్ట్ ఉందని, పక్కన పెట్టేస్తారేమో అని అంతా అనుకున్నారు. కానీ సలార్ 2 కచ్చితంగా ఉంటుందని ప్రశాంత్ నీల్, పృథ్వీరాజ్ సుకుమారన్ చెబుతున్నాడు. ఇప్పటికీ ఓటీటీలో సలార్ ట్రెండ్ అవుతూనే ఉంటుంది. సలార్‌లోని యాక్షన్ సీక్వెన్సులను రోజూ రిపీటెడ్‌గా చూసుకుంటూ ఉంటారు. రెబల్ ఫ్యాన్స్ అయితే రోజూ అదొక దినచర్యగా పాటిస్తుంటారు. ఓటీటీ ఆన్ చేసి సలార్ పెట్టి.. అందులోని ఫైట్స్ సీక్వెన్స్ చూసి రోజుని స్టార్ట్ చేస్తుంటారు.

# ‘వీరమల్లు’ లవ్ మోడ్ ఆన్..



హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డేకి స్పెషల్ పోస్టర్ వచ్చింది. దీంతో పాటు రెండో పాటకు సంబంధించిన అప్డేట్ కూడా ఇచ్చారు. నిధి అగర్వాల్, పవన్ కళ్యాణ్ మధ్య మంచి లవ్ ట్రాక్ కూడా ఉందని ఈ పోస్టర్‌తో అర్థం అవుతోంది. నిధి అగర్వాల్‌కు మంచి స్క్రీన్ స్పేస్ దక్కే ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తారని ప్రకటించారు.

హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది. అయితే హరి హర వీరమల్లు వస్తోంది కాబట్టే.. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమాను సమ్మర్ ఎండింగ్‌లో ప్లాన్ చేశారని అంటున్నారు. హరి హర వీరమల్లు ఫస్ట్ సింగిల్ మాట వినాలి పూర్తిగా లీక్ అయిన సంగతి తెలిసిందే. ఇక పాట లీక్ అయింది కదా ఆ తరువాత అధికారికంగా పాటను వదిలారు. ఇక ఇప్పుడు రెండో పాటకు సంబంధించిన అప్డేట్‌తో హరి హర వీరమల్లు టీం సందడి చేస్తోంది. త్వరగా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఫినిష్ టీజర్, ట్రైలర్‌తో మరింత హైప్ పెంచేయాలని యూనిట్ ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

# 22 ఏళ్ళ తర్వాత యాక్టర్‌గా థమన్..



మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నాడు. కెరీర్ తొలినాళ్లలో శంకర్ దర్శకత్వంలో ‘బాయ్స్’ సినిమా చేసిన థమన్.. ఆ తర్వాత ‘మిస్టర్ మజ్ను’ ‘బేబీ జాన్’ వంటి చిత్రాల్లో క్యామియో అప్పీరియన్స్ ఇచ్చాడు. కొన్ని మ్యూజిక్ వీడియోలతో అలరించాడు. రెండు దశాబ్దాల తరువాత థమన్ మరోసారి బిగ్ స్క్రీన్ మీదకు రావడానికి సిద్ధమయ్యారు. తాజాగా ఆయన నటిస్తున్న సినిమా టైటిల్ టీజర్ ను సోషల్ మీడియాలో షేర్ చేసారు.

నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎస్.థమన్.. యాక్టర్ గా కెరీర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. 2023లో శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘బాయ్స్’ సినిమాతో నటుడిగా పరిచయమయ్యాడు. అందులో హీరో సిద్ధార్థ్ ఫ్రెండ్ గా కనిపించాడు. ఆ తర్వాత మళ్ళీ ఏ సినిమాలోనూ థమన్ నటించాడు. అలా వచ్చి ఇలా వెళ్లిపోయే స్పెషల్ అప్పీరియన్స్ ఇచ్చాడు కానీ.. ఫుల్ లెన్త్ రోల్ చేయలేదు. మ్యూజిక్ మీద ఫోకస్ పెట్టి, నటనకు దూరంగా ఉంటూ వచ్చాడు. అయితే దాదాపు 22 ఏళ్ళ తరువాత తమన్ రీఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. థమన్ ఇప్పుడు ‘ఇదయమ్ మురళి’ అనే తమిళ చిత్రంలో నటిస్తున్నారు. తెలుగు ఆడియన్స్ కు సుపరిచితమైన అథర్వ మురళి ఈ సినిమాలో హీరో. వాలంటైన్స్ డే స్పెషల్ గా ఈ మూవీ టైటిల్ ను అనౌన్స్ చేసారు. ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ టీజర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా థమన్ ట్వీట్ చేస్తూ.. ఈ సినిమా చాలా కాలం గుర్తుండిపోతుందని, అథర్వ మురళితో కలిసి పెద్ద హిట్ కొట్టబోతున్నామని అని పేర్కొన్నారు. టీజర్ చూస్తుంటే థమన్ ఈ సినిమాలో హీరో ఫ్రెండ్ గా ఇంపార్టెంట్ క్యారక్టర్ ప్లే చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

‘వరల్డ్ లోనే ఫస్ట్ ఎమోషన్ లవ్’ అంటూ ప్రారంభమైన ‘ఇదయమ్ మురళి’ టైటిల్ టీజర్ ఆకట్టుకుంటోంది. ఇందులో థమన్ అప్పుడే చదువులు పూర్తి చేసుకున్న ఒక డాక్టర్ గా కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. 2012 వాలెంటైన్స్ డేకి అథర్వ హెల్ప్ తో థమన్ ఒక అమ్మాయికి ప్రపోజ్ చేయడం, వెంటనే ఆమె ఓకే చెప్పడం, అప్పటికప్పుడే చర్చ్ ఫాదర్ ను తీసుకొచ్చి వారిద్దరికీ పెళ్లి చేయడానికి ప్రయత్నించడం వంటి సన్నివేశాలతో ఇంట్రెస్టింగ్ గా సాగింది. ఆ వెంటనే కథను 2025 న్యూయార్క్ కి షిఫ్ట్ చేసి, ఇదొక బ్యూటిఫుల్ ఎమోషనల్ లవ్ డ్రామా అనే హింట్ ఇచ్చారు.



# వీడియోలు షేర్ చేసిన అమీషా

బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా ‘గదర్ 2’. ఇందులో అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ ముఖ్య పాత్రలు పోషించారు. అనిల్ శర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 ఇండిపెండెన్స్ డే స్పెషల్ గా రిలీజయ్యింది. బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అయితే దర్శకుడు తనకు చెప్పకుండా ఈ సినిమా క్లైమాక్స్ మార్చేసాడని అమీషా ఆరోపించింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా దీనికి సంబంధించిన అమీషా కొన్ని వీడియోలు పంచుకుంది.

కోవిడ్ పాండమిక్ తర్వాత బాలీవుడ్ బాక్సాఫీస్ కు ఊపిరి పోసిన సినిమా ‘గదర్ 2’. సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ కలిసి నటించిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా 690 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమా చూడటానికి జనాలు ట్రాక్టర్లు, ట్రక్కుల్లో థియేటర్లకు తరలి వచ్చారంటేనే అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ మూవీ క్లైమాక్స్ విషయంలో దర్శకుడు – హీరోయిన్ మధ్య వివాదం నెలకొంది. నేరేషన్ టైంలో తనకు చెప్పిన సీన్ ని మార్చేసి తీసినట్లుగా అమీషా ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. తాజాగా నెరేషన్‌కు సంబంధించిన కొన్ని వీడియో ప్రూఫ్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది.

‘2001’లో వచ్చిన ‘గదర్: ఏక్ ప్రేమ్ కథ’ చిత్రానికి సీక్వెల్ గా ‘గదర్ 2’ రూపొందింది. ఇందులో తారాసింగ్ గా సన్నీ డియోల్, సకీనానేగా అమీషా పటేల్, చరణ్ జీత్ క్యారక్టర్ ను దర్శకుడు అనిల్ శర్మ తనయుడు ఉత్కర్ష్ శర్మ పోషించారు. అయితే సినిమా క్లైమాక్స్ లో విలన్ ను సకీనానే చంపుతు ందని తనకు చెప్పారని, కానీ చివరకు ఆ సన్నివేశాన్ని మార్చేసి చరణ్ జీత్ పాత్రతో విలన్‌ను చంపిం చారని అమీషా ఆరోపించింది. దీనిపై అనిల్ శర్మ స్పందిస్తూ అమీషా అబద్దం చెబుతో ందని అన్నారు. ఈ నేపథ్యంలోనే అమీషా దర్శకుడి నేరేషన్ వీడియోలను పోస్ట్ చేసింది.ఖ‘గదర్ 2’ క్లైమాక్స్‌లో లో విలన్‌ను చంపేస్తానని అనిల్ శర్మ పబ్లిక్ గా మాట్లాడుతూ నాతో చెబుతున్న వీడియో ఇది. ఇందులో విలన్‌ను సకీనానే చంపుతుందని ఆయన చెప్పాడు. ఇప్పుడు మాత్రం ఆయన తాను అలా చెప్పలేదని అంటున్నాడు. అలా ఎలా చెబుతాడు? ఇప్పుడు వీడియోలతో సహా ప్రూఫ్స్ పెడుతున్నాను. దీనికి సమాధానం చెప్పండి. ప్రపంచానికి నిజం తెలుసు. ఈ వీడియోలు మీ మోసపూరిత వాగ్దానానికి రుజువు అయినప్పుడు మీరు ఎలా తిరస్కరించగలరు?” అని అమీషా పటేల్ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. మూడు పార్టులుగా పెట్టిన ఈ వీడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి. తాజాగా అనిల్ శర్మ ఇంటర్వ్యూకి సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ పంచుకుంది. అలానే “ఖచ్చితంగా సకీనా లేకుండా తారా లేదు, తారా లేకుండా సకీనా లేదు” అంటూ పోస్ట్ పెట్టింది.

# హీరో ఎవరో చెప్పిన విష్ణు





మంచు విష్ణు నటించిన లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ ‘కన్నప్ప’. శివ భక్తుడు కన్నప్ప కథ ఆధారంగా ఈ మైథలాజికల్ డ్రామా తెరకెక్కింది. ఇది విష్ణు డ్రీం ప్రాజెక్ట్. రూ.100 కోట్లకు పైగా భారీ బడ్జెట్ తో తన హోమ్ ప్రొడక్షన్ లో నిర్మించారు. సమ్మర్ లో రిలీజ్ కాబోతున్న ఈ మూవీ ప్రమోషన్స్ చాలా రోజుల క్రితమే మొదలయ్యాయి. తెలుగుతో పాటుగా హిందీ, తమిళ, మలయాళ భాషల్లో జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇందులో భాగంగా విష్ణు తాజాగా ఓ తమిళ మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ తీయాలనే తన మనసులోని కోరికను వెలిబుచ్చారు.


తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడు మంచు మోహన్ బాబుకి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. హీరోగా, విలన్ గా, కామెడీ విలన్ గా, కమెడియన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో విభిన్నమైన పాత్రల్లో సినీ అభిమానులను అలరించారు. 565కి పైగా చిత్రాల్లో తన విలక్షమైన నటనతో, డైలాగ్ డెలివరీతో మెప్పించారు. అందుకే ఫ్యాన్స్ ఆయన్ను ‘డైలాగ్ కింగ్’ అని, ‘కలెక్షన్ కింగ్’ అని పిలుచుకుంటున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణించారు. సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోహన్ బాబు బయోపిక్ తీయాలని ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు ఆశ పడుతున్నారు.

‘కన్నప్ప’ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మంచు విష్ణు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పటికిప్పుడు తన తండ్రి బయోపిక్ తీయాలనే ఆలోచన లేదని, కానీ భవిష్యత్ లో తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ అందులో తాను హీరోగా నటించనని, ఎందుకంటే తన తండ్రి పాత్రకి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేనని అన్నారు. మోహన్ బాబు బయోపిక్ తీస్తే మాత్రం కచ్చితంగా తమిళ హీరో సూర్యతో తీస్తానని మంచు విష్ణు చెప్పారు. తన బ్యానర్ లో సొంత నిర్మాణంలో ఆ బయోపిక్ రూపొందిస్తానని పేర్కొన్నారు.

మోహన్ బాబు లైఫ్ లో సినిమాకి అవసరమైన ఎలిమెంట్స్ ఉన్నాయనే చెప్పాలి. భక్తవత్సలం నాయుడుగా ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఇంత పెద్ద స్థాయికి ఎదిగారు. ఆయన సినీ కెరీర్, రాజకీయ వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. తన నట వారసులుగా మంచు విష్ణు, మనోజ్, లక్ష్మీ ప్రసన్నలను చిత్ర పరిశ్రమలోకి తీసుకురావడం దగ్గర నుంచి.. నిన్న మొన్నటి మంచు ఫ్యామిలీలో వివాదం వరకూ ఎన్నెన్నో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. కనుక ఆయన లైఫ్ స్టోరీతో బయోపిక్ తీస్తే వర్కౌట్ అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇక హీరో సూర్యతోనూ మంచు ఫ్యామిలీకి సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో సూర్య హోమ్ బ్యానర్ లో తెరకెక్కిన ‘ఆకాశం నీ హద్దురా’ సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ఇరువురు చాలా సార్లు కలుసుకున్నారు. సూర్య సైతం మోహన్ బాబు అంటే తనకు చాలా గౌరవం ఉందని పలు సందర్భాల్లో అన్నారు. మరి ఫ్యూచర్ లో మోహన్ బాబు బయోపిక్ తీయాలని అనుకుంటే, సూర్య లీడ్ రోల్ లో నటించడానికి అంగీకరిస్తారేమో చూడాలి. ఇక ‘కన్నప్ప’ విషయానికొస్తే ఏప్రిల్ 26న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గీతా ఆర్ట్స్‌లో కింగ్ నాగార్జున..



గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన సినిమా ‘తండేల్’. అల్లు అరవింద్ ప్రెజెంట్స్‌లో బన్నీ వాసు నిర్మించారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఈ నేపథ్యంలో నిన్న గురువారం సాయంత్రం శ్రీకాకుళంలో గ్రాండ్ గా థ్యాంక్యూ మీట్ నిర్వహించారు. కోడి రామ్మూర్తి నాయుడు స్టేడియంలో జరిగిన ఈ ఈవెంట్ కు హీరోహీరోయిన్లు, దర్శక నిర్మాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ త్వరలోనే మరో అక్కినేని హీరోతో సినిమా చేయబోతున్నట్లుగా ప్రకటించారు.

టాలీవుడ్ లో అక్కినేని – అల్లు ఫ్యామిలీల మధ్య స్పెషల్ బాండింగ్ ఉంది. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థను నిర్వహిస్తున్న కింగ్ నాగార్జున, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ మధ్య ఎన్నో ఏళ్ళ పరిచయం వుంది. రెగ్యులర్ గా కలుసుకోకపోయినా, కలిసినప్పుడు మాత్రం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటారు. ఇక గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అక్కినేని వారసులైన నాగచైతన్య, అఖిల్ లకు మంచి హిట్ సినిమాలు వచ్చాయి. ఈ క్రమంలో నాగ్ తో ఒక మూవీ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే త్వరలోనే నాగార్జునతో కూడా సినిమా ఉంటుందని అల్లు అరవింద్ హింట్ ఇచ్చారు.

‘తండేల్’ మూవీ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించిన నేపథ్యంలో, నిన్న గురువారం సాయంత్రం శ్రీకాకుళంలో గ్రాండ్ గా థ్యాంక్యూ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ‘చైతన్య, అఖిల్ లకు హిట్ ఇచ్చారు.. కింగ్ నాగార్జునతో ఏదైనా మాస్ యాక్షన్ రొమాంటిక్ సినిమా చేసే ఆలోచన ఉందా?’ అని ప్రశ్నించగా.. కచ్చితంగా ఉంటుందని అల్లు అరవింద్ చెప్పారు. “మీరు చెప్పినట్టు కాదు కానీ, ఇంకో మంచి కథ తయారవుతోంది. స్క్రిప్ట్ పూర్తవ్వగానే నాగార్జునతో సినిమా ఉంటుంది” అని అన్నారు. దీని బట్టి త్వరలోనే అక్కినేని – అల్లు కాంబినేషన్ లో మరో ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని క్లారిటీ వచ్చేసింది.

గీతా ఆర్ట్స్ బ్యానర్ లో యువసామ్రాట్ నాగచైతన్య హీరోగా ‘100% లవ్’ అనే సినిమా వచ్చింది. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంతో బన్నీ వాసు నిర్మాతగా పరిచయమయ్యారు. ఆ కృతజ్ఞతతోనే ఇప్పుడు చైతూతో భారీ బడ్జెట్ ఖర్చు చేసి ‘తండేల్’ చిత్రాన్ని రూపొందించారు. అక్కినేని హీరోని రూ.100 కోట్ల క్లబ్ లో కూర్చోబెడతానని ప్రామిస్ చేసారు. చెప్పినట్లుగానే ఈ సినిమా మరికొన్ని రోజుల్లో మైలురాయి మార్క్ ను క్రాస్ చేయబోతోంది. చందూ మొండేటి డైరెక్ట్ చేసిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిలర్ ఇప్పటికే రూ. 90 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

జీఏ2 పిక్చర్స్ బ్యానర్ లో అఖిల్ హీరోగా ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ చిత్రాన్ని రూపొందించారు బన్నీ వాసు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. అఖిల్ కెరీర్ లో ఫస్ట్ హిట్ గా నిలిచింది. ఇలా అక్కినేని హీరోలకు మూడు బ్లాక్ బస్టర్ సినిమాలు ఇచ్చిన బన్నీ వాసు.. నాగార్జున డేట్స్ ఇస్తే గీతా ఆర్ట్స్ లో వీటన్నంటి కంటే పెద్ద సినిమా చేసి సూపర్ డూపర్ హిట్ కొడతామని ఇటీవల సక్సెస్ మీట్ లో అన్నారు. లేటెస్టుగా అల్లు అరవింద్ సైతం నాగ్ కోసం ఓ స్టోరీ రెడీ చేస్తున్నట్లుగా స్పష్టం చేసారు.

నాగార్జున విషయానికొస్తే.. గతేడాది సంక్రాంతికి ‘నా సామిరంగా’తో హిట్టు కొట్టారు. ఆ తర్వాత సోలోగా మరో సినిమా చేయలేదు. రజనీకాంత్ తో కలిసి ‘కూలీ’.. ధనుష్ తో ‘కుబేర’ వంటి చిత్రాల్లో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఇవి హిట్టయినా టోటల్ క్రెడిట్ నాగ్ ఒక్కడికే దక్కదు. అందుకే సోలోగా ఓ పెద్ద సినిమా చేయాలని అక్కినేని అభిమానులు కోరుకుంటున్నారు. ఏడాది కాలంగా ఎందరో డైరెక్టర్ల పేర్లు తెర మీదకు వచ్చాయి కానీ, ఏదీ ఫిక్స్ అవ్వలేదు. మరి త్వరలోనే కింగ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ తో వస్తారేమో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,